

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States




శ్రద్ధాంజలి
ఆత్మీయతకు మారు పేరు,
కీ॥శే॥ వంజరపు సూర్యరావు గారి
మరణం మాకు తీరని లోటు,
వారి ఆత్మకు శాంతి కలగాలని
భగవంతుడిని కోరుతూ..
-వీర్ల శ్రీరామ్ యాదవ్



సంపుటి : 23 | సంచిక : 286 | ది. 22-1-2025 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# రంగం ఏదైనా.. భారతీయులదే విజయం

**దావోస్ సీఐఐ సెషన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు**

- వంద దేశాల్లో తెలుగు ప్రజల సేవలు
- గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగే సత్తా ఉంది
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఏపీ విధానం
- గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఫ్యూయల్ రంగంలో అగ్రగామిని చేస్తాం
- ఆంధ్రప్రదేశ్‌లో అవకాశాలను అందిపుచ్చుకోండి





**దావోస్,జనవరి 21 (వార్తాప్రభ) :** వ్యాపార, వాణిజ్య రంగాల్లో విజయం సాధించి... గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగే సత్తా భారతీయుల్లో ఉందని..., ప్రపంచంలో అందరికీ అత్యంత ఆమోదయోగ్యమైన ఏకైక కమ్యునిటీగా భారతీయులు గుర్తింపు పొందారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) రెండో రోజున, భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ప్రత్యేక సెషన్‌లో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ముఖ్యమంత్రి ప్రసంగించారు. 100కు పైగా దేశాల్లో తెలుగువారు ఉన్నారని, తక్కువ సమయంలోనే ఇంతలా తెలుగువారు విశ్వవ్యాప్తం అవుతారని ఎవరూ ఊహించలేదన్నారు. మానవ వనరుల లభ్యత ఏపీకి ప్లస్ పాయింట్ అని, భారతీయ పారిశ్రామికవేత్తలు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంతోమంది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దోహదపడుతున్నారని, తమ ప్రతిభతో రాణిస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు.

**సరైన సమయంలో సరైన ప్రధాని :** "25 ఏళ్ల క్రితం బిల్ గేట్స్ ఇంటర్నెట్ ప్రవేశపెట్టారు. 1991లో భారత ప్రభుత్వం ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చింది. ఈ రెండింటిని అవకాశంగా తీసుకుని మేము రెండవ దశ సంస్కరణలు తీసుకొచ్చాం. ఫలితాలు వచ్చాయి. సరైన సమయమంలో దేశానికి సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. మూడవ సారి నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారు. చాలా దేశాల్లో రాజకీయ సందిగ్ధత ఉంది... కానీ భారతదేశంలో అది లేదు. పరిపాలనలో ఒక స్పష్టతతో వెళ్తున్నారు." అని చంద్రబాబు అన్నారు.

**నాటి సంస్కరణల ఫలితమే నేటి హైదరాబాద్ :** నాడు తాను తెచ్చిన సంస్కరణలతో రెండున్నర దశాబ్ధాల్లో హైదరాబాద్ అభివృద్ధి చెందిందని, గ్రూప్ ఆఫ్ కాన్సెప్ట్ రూపొందించడంలో ట్రాక్ రికార్డ్ ఉందని, హైదరాబాద్ కూడా ఒక గ్రూప్ ఆఫ్ కాన్సెప్ట్ నగరం అయ్యిందని అన్నారు. దేశంలో నివాసయోగ్యానికి హైదరాబాద్ అత్యంత అనువైనం ప్రాంతంగా తీర్చిదిద్దామని అన్నారు. ఫార్మా, ఐటీ, ఫైనాన్స్, క్రీడలు, ఆసుపత్రులు ఇలా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించిందన్నారు.

**వచ్చేది భారత యుగం :** GDP వృద్ధి రేటులో భారతదేశం అగ్రగామిగా ఉందని, ఇదే స్థాయిలో వృద్ధి నమోదు చేస్తామనే నమ్మకం ఉందన్నారు. 2028 నుంచి భారత యుగం ప్రారంభమవుతుందని చెప్పారు. భారతదేశాన్ని ప్రపంచంలో సూపర్ పవర్‌గా చేసేందుకే 'వికసిత్ భారత్ 2047' ప్రణాళికలను ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ అమలు చేస్తున్నారని, సుస్థిర ప్రభుత్వంతో కూడిన 'దార్శనికత కలిగిన నాయకుడు' మోదీ అని చంద్రబాబు ప్రశంసించారు. సంపద సృష్టిలో భారతీయులు అగ్రగామిగా ఎదగడం ద్వారా 2047 నాటికి భారత్ తొలి రెండు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

**స్వర్ణాంధ్ర - 2047 విజన్ :** స్వర్ణాంధ్ర %-% 2047 విజన్ రోడ్‌మ్యాప్‌లో భాగంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న పది మార్గదర్శక సూ త్రాలను ముఖ్యమంత్రి వివరించారు. కాస్ట్ ఆప్టిమైజేషన్, పర్యావరణ సమతుల్యతపై దృష్టి పెట్టి గ్లోబల్ గ్రీన్ హైడ్రోజన్, ఫ్యూయల్ మార్కెట్‌లలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా చేస్తున్నామని, కాకినాడ వంటి పటిష్టమైన ఓడరేవుల ద్వారా ప్రపంచానికి గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. స్వర్ణాంధ్ర %-% 2047 విజన్ రూపకల్పనలో టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ మార్గనిర్దేశాన్ని మరిచిపోలేమన్నారు.

**అమరావతిలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ :** భవిష్యత్ నాయకులను సిద్ధం చేయడానికి అమరావతిలోని గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ (%+ూజ%) దోహదపడుతుందన్నారు. నాయకత్వ వికాసాన్ని పెంపొందించడానికి స్విట్జర్లాండ్‌కు చెందిన ఐఎండీ బిజినెస్ స్కూల్, జీఎల్‌సీ మధ్య అవగాహన కలిగిందన్నారు. సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి, దైనందిన జీవితాన్ని మెరుగుపరచడానికి ఏఐ, రియల్ టైమ్ డేటా వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాల్సిన అవసరాన్ని చంద్రబాబు వివరించారు. భారతదేశం అందించిన సేంద్రియ వ్యవసాయం ప్రపంచ సమాజానికి ఒక వరంగా చంద్రబాబు పేర్కొన్నారు. పీ4 మోడల్ ద్వారా ప్రభుత్వ-ప్రైవేటు-పబ్లిక్ భాగస్వామ్యాన్ని ఇటు పాలనలోనూ తీసుకువచ్చామని చెప్పారు. హరిత పారిశ్రామికీకరణ, డీప్-టెక్ ఇన్నోవేషన్, సమ్మిళిత నాయకత్వంపై దృష్టి సారించామని చెప్పారు.

# 'కాళేశ్వరం' లక్ష్యమేంటి.. ఆదాయ సృష్టి ఎలా?

- రామకృష్ణారావును ప్రశ్నించిన కమిషన్
- జస్టిస్ పీసీ ఘోష్

**హైదరాబాద్,జనవరి 21 (వార్తాప్రభ) :** ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరయ్యారు. ఆయన్ను కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ విచారించారు. ఇప్పటికే రామకృష్ణారావు సమర్పించిన అఫిడవిట్, కాగ్ నివేదిక ఆధారంగా ప్రశ్నించారు. కాళేశ్వరం కార్పొరేషన్ రుణాలు, ప్రాజెక్టు డిజైన్‌లు, బడ్జెట్ కేటాయింపులపై కమిషన్ ప్రశ్నించింది. కార్పొరేషన్‌కు నిధులు ఎలా సమకూర్చారు? కార్పొరేషన్ ద్వారా ఆదాయాన్ని ఎలా జనరేట్ చేస్తారు? డిజైన్ల విషయంలో నిబంధనలు పాటించారా? అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదేనని రామకృష్ణారావు తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణ విషయంలో కోర్ కమిటీ రికార్డులు లేవని కమిషన్ ముందు చెప్పారు. ప్రాజెక్టు తొందరగా కట్టారు కానీ, నిబంధనలు పాటించలేదని ఈ సందర్భంగా కమిషన్ వ్యాఖ్యానించింది. కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యం, రెవెన్యూ ఎలా జనరేట్ చేస్తారని కమిషన్ ప్రశ్నించగా.. పరిశ్రమలకు నీళ్లు విక్రయించి ఆదాయం పొందేలా చేయడమే ప్రాజెక్టు లక్ష్యమని రామకృష్ణారావు తెలిపారు. అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు ఫిజికల్ పాలసీలు పెట్టలేదని ఈ సందర్భంగా కమిషన్ రికార్డులు చూపించింది. నిధుల విడుదల విషయంలో బిజినెస్ రూల్స్ పాటించలేదు, ఆర్థిక పరమైన అంశాల్లో రికార్డులు నిర్వహించలేదని పేర్కొంది. ప్రాజెక్టు కోసం ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ రుణాలు తీసుకుందని, 9 నుంచి 10.5 శాతం వడ్డీతో రుణాలు చెల్లిస్తున్నామని రామకృష్ణారావు వివరణ ఇచ్చారు

# తెలంగాణలో ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న స్కైరూట్ కంపెనీ



**హైదరాబాద్,జనవరి 21 (వార్తాప్రభ) :** హైదరాబాద్‌కు చెందిన అంతరిక్ష సాంకేతిక రంగంలోని కంపెనీ స్కైరూట్ ఏరో స్పేస్‌తో దావోస్ లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకం చేశారు. ఒప్పందం ప్రకారం తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ మరియు టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తుంది. ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు స్కైరూట్ కంపెనీ దాదాపు రూ. 500 కోట్ల పెట్టుబడి పెట్టనుంది, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఒప్పందం పట్ల తన ఆనందం వ్యక్తం చేశారు. హైదరాబాద్ కు చెందిన సంస్థ అత్యాధునిక సాంకేతిక రంగంలో విజయం సాధించటం గర్వంగా ఉందన్నారు. తెలంగాణకు చెందిన యువకులు ప్రపంచంలోనే అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించటంతో పాటు, రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చినందుకు అభినందించారు. స్కైరూట్ కంపెనీతో ప్రభుత్వ భాగస్వామ్యం అంతరిక్ష రంగంపై తమ వ్యూహాత్మక దృష్టిని చాటిచెపుతుందని అన్నారు. త్వరలోనే హైదరాబాద్ ప్రైవేట్ రంగ అంతరిక్ష కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం మాకు సంతోషంగా ఉందని స్కై రూట్ కో ఫౌండర్ పవన్ కుమార్ చందన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్, హైదరాబాద్ రైజింగ్ లక్ష్య సాధనలో భాగం పంచుకుంటామని అన్నారు.

# జవాన్ కార్తీక్ మృతి పట్ల చంద్రబాబు, జగన్ సంతాపం

**అమరావతి,జనవరి 21 (వార్తాప్రభ) :** జమ్మూకశ్మీర్ లో నిన్న సైనికులు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన కాల్పుల్లో చిత్తూరు జిల్లాకు చెందిన జవాన్ కార్తీక్ మృతి చెందారు. బంగారువాండ్లపల్లె మండలం ఎగువ రాగిమానుపెంటకు చెందిన కార్తీక్ ముష్కరులను ఎదుర్కొంటూ తీవ్రంగా గాయపడి వీరమరణం చెందారు. ఆయన మృతి పట్ల అందరూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ సీఎం జగన్ కూడా సంతాపం వ్యక్తం చేశారు. కార్తీక్ మృతి వార్త తనను తీవ్రంగా కలచివేసిందని చంద్రబాబు అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కార్తీక్ కు సంతాపం ప్రకటిస్తూ... ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చెప్పారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జగన్ స్పందిస్తూ... కార్తీక్ చూపించిన ధైర్యసాహసాలకు, త్యాగానికి శాల్యూట్ చేస్తున్నానని అన్నారు. ఈ కష్ట సమయంలో కార్తీక్ కుటుంబానికి అండగా నిలుద్దామని చెప్పారు. కార్తీక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# సీఎంఏలో ఎంజేపీ విద్యార్థుల ప్రతిభ

- 104 మందికి 97 మంది ఉత్తీర్ణత
- మంత్రి సవిత హర్షం



**అమరావతి,జనవరి 21 (వార్తాప్రభ) :** సీఎంఏ (సర్టిఫైడ్ మేనేజ్ మెంట్ అకౌంటెన్సీ) ఫౌండేషన్ పరీక్షల్లో ఎంజేపీ గురుకుల కళాశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ పరీక్షకు 104 మంది విద్యార్థులు హాజరవ్వగా, 97 మంది ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రంలో 18 ఎంజేపీ గురుకుల కళాశాలలకు చెందిన 104 మంది విద్యార్థులు సీఎంఏ ఫౌండేషన్ పరీక్షకు సిద్ధమయ్యారు. వారికి నెల్లూరుకు చెందిన రావూస్ విద్యా సంస్థ ఉచితంగా ఆన్ లైన్ ద్వారా శిక్షణ అందజేసింది. విద్యార్థులకు పలు అంశాల్లో ఎంజేపీ కళాశాలల సిబ్బంది సలహాలు సూచనలు కూడా అందజేశారు. ఇటీవల విడుదలైన సీఎంఏ ఫౌండేషన్ పరీక్షా ఫలితాల్లో 104 విద్యార్థులకు గాను 97 మంది ఉత్తీర్ణత సాధించారు. వారంతా సీఎంఏ ఇంటర్మీడియట్ అర్హత సాధించారు. ఈ పరీక్షల్లో గట్టెక్కితే సీఎంఏ ఫైనల్ చేరుకోనున్నారు. సీఎంఏ ఫౌండేషన్ పరీక్షా ఫలితాల్లో అర్హత సాధించిన విద్యార్థులకు ప్రైవేటు కంపెనీల్లో రూ.30 నుంచి రూ.40 వేల ప్యాకేజీ లభించే అవకాశముంది.

**మంత్రి సవిత హర్షం..** సీఎంఏ ఫౌండేషన్ పరీక్షల్లో 97 మంది ఎంజేపీ గురుకుల కళాశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆన్ లైన్ ద్వారా ఉచిత శిక్షణ అందజేసిన రావూస్ కు, కళాశాల సిబ్బందికి, విద్యార్థులకు ఆమె అభినందనలు తెలియజేశారు. బీసీ విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, అత్యుత్తమ స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

# శ్రీవేణుగోపాలస్వామి దేవాలయం చైర్మన్ వంజరపు సూర్యారావు అకాల మృతి

- శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం అభివృద్ధి లో సూర్యారావుది కీలకమైన పాత్ర
- సూర్యారావు భౌతిక కాయాన్ని సందర్శించిన మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు





**విజయవాడ పశ్చిమ,జనవరి 21 (వార్తాప్రభ) :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం అభివృద్ధి లో వంజరపు సూర్యారావు కీలకమైన పాత్ర పోషించారని ఆయన అకాల మృతి తీరని లోటు అని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం రాత్రి వంజరపు సూర్యారావు (65) గుండె పోటుతో అకస్మాత్తుగా మృత్యు వాత పడ్డారు. సమాచారం అందుకున్న దేవాదాయ ధర్మాదాయ శాఖా మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు 46 వ,డివిజన్ లో వంజరపు సూర్యా రావు స్వగృహంలో ఆయన భౌతిక కాయాన్ని మంగళవారం ఉదయం సందర్శించారు. వంజరపు భౌతిక కాయానికి పూలమాలలు వేసి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఆయన కుటుంభ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వెల్లంపల్లి మాట్లాడుతూ తాను దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి గా వున్నప్పుడు కొత్తపేట లోని నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద గల సుమారు 120 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ కోటి నిధులు మంజూరు చేయించగా ఆ దేవాలయం నూతన హంగులు సంతరించుకోవడానికి గుడి చైర్మన్ గా తన కమిటీ సభ్యులు సమన్వయం తో చైర్మన్ శ్రీ వంజరపు సూర్యారావు ఎంతో కృషి చేశారని వంజరపు సేవలు వెల్లంపల్లి గుర్తు చేశారు. కాగా ఆయన మృతి యదు వంశస్తులకు తీరని లోటు అని వార్తా ప్రభ జాతీయ దినపత్రిక సంపాదకులు వీర్ల శ్రీరామ్ యాదవ్ విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే వార్తా ప్రభ దినపత్రిక స్టేట్ బ్యూరో చీఫ్, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యేమినేని వెంకట రమణ, ఐతా కృష్ణ కిశోర్, ఆంధ్ర పత్రిక విలేకరి తిరుమలశెట్టి నాగేశ్వరరావు, తదితరులు వంజరపు పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళులార్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**విద్యుత్ ఉద్యోగుల సమస్యలు మా సమస్యలుగా భావిస్తా..**

- గొట్టిపాటి రవికుమార్, విద్యుత్ శాఖ మంత్రి

- 7లో

# అర్హత కలిగిన ప్రతీ పేదవాడికి స్వంత ఇల్లు అందించడం ముఖ్యమంత్రి ఆశయం

- మార్చి లో లక్ష ఇళ్ళు పూర్తిచేసి, లబ్దిదారులకు గృహప్రవేశాలకు ఇళ్ల తాళాలు అందిస్తాం
- ఎన్టీఆర్ గృహ లేఔట్ లలో మౌలిక సదుపాయాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి
- రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి





**ఏలూరు,జనవరి 21 (వార్తాప్రభ) :** రానున్న 5 సంవత్సరాలలో రాష్ట్రంలోని అర్హత కలిగిన ప్రతీ పేదవానికి ఇల్లు అందించాలన్న ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని, మార్చి లో లక్ష గృహల నిర్మాణాలను పూర్తిచేసి, లబ్దిదారులకు ఇంటి తాళాలు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపడతారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఏలూరు మండలం పోణంగిలో ఎన్టీఆర్ గృహ లేఔట్ ను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, గృహ నిర్మాణ అధికారులతులతో కలిసి మంత్రి పరిశీలించారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుగుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ ఇళ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, త్రాగునీరు, డ్రైనేజి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా లేఔట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన ప్రతీ నిరుపేదకు స్వంత గృహం అందించాలన్న ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఉన్నారని, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. మార్చ్ లోగా రాష్ట్రంలో లక్ష గృహాల నిర్మాణాలను పూర్తి చేసి, లబ్దిదారులకు తాళాలు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపట్టనున్నారన్నారు. పోణంగి లేఔట్ లో 7035 గృహాలకు గాను, 5667 మంది లబ్దిదారులకు మంజూరు పత్రాలను మంజూరు చేయడం జరిగిందని, 875 ప్రారంభించారన్నారు. ఎన్టీఆర్ గృహ లేఔట్ లలో మౌలిక సదుపాయాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలనీ, లబ్ధిదారులు గృహప్రవేశాలకు అనుగుణంగా గృహాలు సిద్ధం చేయాలనీ అధికారులను మంత్రి ఆదేశించారు. లేఔట్ లో పనుల నిమిత్తం ఇసుక కొరత లేకుండా వారం రోజుల్లో లేఔట్ లో స్టాక్ పాయింట్ ను ఏర్పాటు చేస్తామన్నారు. 80 శాతానికిపైగా నిర్మాణపనులు పూర్తయిన గృహాలను పూర్తిచేయడంలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పోణంగి లేఔట్ లో మార్చ్ నాటికి రెండు వేల గృహాలు సిద్ధంచేయాలని మంత్రి గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. లేఔట్లలోని గృహాలకు విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజి పనులను కాంట్రాక్టర్లు నిర్దేశించిన సమయంలో పూర్తిచేసేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. పనులు పూర్తికావడంతో అధికారుల పర్యవేక్షణ లోపం ఉంటె సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని మంత్రి హెచ్చరించారు. విద్యుత్ సమస్యలు కూడా పరిష్కరిస్తామన్నారు. ఏలూరు నియోజకవర్గంలో సుమారు 25 వేల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని పట్టుదలతో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి కృషి చేస్తున్నారన్నారు. ఇళ్ల నిర్మాణానికి డ్వాక్రా మహిళలకు ఇచ్చే రుణాన్ని 35 వేల రూపాయల నుండి లక్ష రూపాయలకు పెంచే అంశాన్ని, అదే విధంగా ఎస్.సి., ఎస్టీలకు గృహ నిర్మాణానికి 50 వేలు, 75 వేల రూపాయలు అదనంగా అందించే విషయాన్నీ ముఖ్యమంత్రి పరిశీలిస్తున్నారన్నారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారులు 2026, డిసెంబర్ నాటికి ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసుకోవాలని, లేనియెడల గృహ మంజూరు రద్దు చేయడం జరుగుతుందన్నారు. కావున లబ్ధిదారులు తమ గృహాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ పేదప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం పేదలకు గృహాల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే ఎన్టీఆర్ గృహ నిర్మాణాలను పట్టాలెక్కించి త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నదని, ఎన్టీఆర్ గృహ లేఔట్లలో మౌలిక సదుపాయాలు వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, ఆర్టీసీ విజయవాడ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు,ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యనారాయణ, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ భానుప్రతాప్, తహసీల్దార్ శేషగిరిరావు, స్థానిక కార్పొరేటర్లు ప్రభృతులు పాల్గొన్నారు.

**కొమడవోలు లేఔట్ ను పరిశీలించిన మంత్రి పార్థసారథి..** అనంతరం కొమడవోలులోని ఎన్టీఆర్ గృహ లేఔట్ ను మంత్రి పార్థసారథి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ లేఔట్ లో విద్యుత్, మంచినీరు, డ్రైనేజి లు ఏర్పాటు చేయాలనీ కోరారు. లేఔట్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. తమ లేఔట్ లో గృహ నిర్మాణ మెటీరియల్ ను కొందరు దుండగులు దొంగతనాలు చేస్తున్నారని ఫిర్యాదు చేయగా, కొమడవోలు ఎన్టీఆర్ గృహ కాలనీలో దొంగతనాలు నివారించడానికి పోలీస్ పెట్రోలింగ్ చేయాలనీ మంత్రి ఆదేశించారు. కొమడవోలు లేఔట్ లో మార్చ్ నాటికి 1500 గృహాలు పూర్తి చేయాలనీ అధికారులను మంత్రి ఆదేశించారు.

# టెన్త్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికిన జూనియర్లు




**మైలవరం,జనవరి 21 (వార్తాప్రభ) :** స్థానిక నారాయణ ఈ టెక్నో అండ్ ఒలింపియాడ్ స్కూల్ లో ఈ ఏడాది( 2024-25 )టెన్త్ స్టూడెంట్స్ కి జూనియర్లు (9వ తరగతి) విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు.పాఠశాల లో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన టెన్త్ వీడ్కోల సభకు ముఖ్య అతిథులు గా మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి చంద్రశేఖర్,పాఠశాల ఎ.జి.యమ్ హరీష్ బసవరాజు ఎం ఈ వొ -2 ఎల్.బాలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం పదోతరగతి విద్యార్థులు సభా వేదికపైకి వచ్చి తమ అనుభవాలను పంచుకున్నారు.తాము చదువుకుం టున్న పాఠశాలకు, ఉపాధ్యాయులకు,తోటి విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.ఆటపాటలతో 9వ తరగతి విద్యార్థుల వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు చూసి టెన్త్ విద్యార్థులు చిరునవ్వులు చిందించారు. 10 వ తరగతి విద్యార్థులు 9వ తరగతి చదువుతున్న తమ జూనియర్ లకు జ్ఞాన జ్యోతిని పంచిపెట్టిన కొవ్వొత్తులను వెలిగించే కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.ఈ వేడుక సీనియర్ల నుంచి జూనియర్ లకు బాధ్యత మరియు వారసత్వాన్ని బదిలీ చేయడానికి ప్రతీక గా చెప్పవచ్చు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిన్సిపాల్ రత్న కుమారి మాట్లాడుతూ వీడ్కోలు అనేవి కేవలం మంగింపు మాత్రమే కాదనీ,కొత్త ఆరంభానికి,ప్రతి విద్యార్థిలో ఆత్మ విశ్వాసం నిపడానికి,దృఢ నిశ్చయంతో తమ కళ లను సాకారం చేసుకునేలా ప్రోత్సహించడమే అన్నారు.నారాయణ విద్యా సంస్థలు విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన కాలపు విలువలు, జ్ఞానన్ని మరియు జ్ఞాపకాలను అందిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇ-కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ అదిలక్ష్మి, ఇ-చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ మనిషా, డీన్ శామ్సన్, ఏ.వొ దివ్య 10వ తరగతి విద్యా బోధకులు,విద్యార్థుల తల్లిదండ్రు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో 36వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు




**మైలవరం,జనవరి 21 (వార్తాప్రభ) :** స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నందిగామ డివిజన్ పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సరస్వతి ఆధ్వర్యంలో 36వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇల్ల రవి అధ్యక్షతన జరిగిన సభలో డిఇఇ సరస్వతి రోడ్డుమీద వాహనాలు నడిపేవారు పాటించాల్సిన నియమ నిబంధన గురించి విద్యార్థులకు వివరించారు.ప్రతి ప్రాణం అమూల్యమైనదని అన్నారు.ఇటీవల గ్రామ రహదారులలో కూడా రోడ్డు ప్రమాదాలు ఎక్కువైపోయాయని, వాటిని నియంత్రించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఆధారపడి ఉందన్నారు. ద్విచక్ర వాహన దారులైతే హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. ఏఇఇ గిరిధర్ మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎవరు వాహనం నడపకూడదని అది చట్టరీత్యా నేరమని అన్నారు.ప్రతి ఒక్కరూ 18 సంవత్సరా లు నిండిన వారు డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని,జాగ్రత్తగా వాహనాలు నడపాలని విద్యార్థులకు సూచించారు. ఏఈ సత్యనారాయణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి విద్యార్థి తమ బాధ్యతను తెలుసుకొని జీబ్రా క్రాసింగ్ లో మాత్రమే రోడ్డు దాటాలని తెలియజేశారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రంగారావు మాట్లాడుతూ కళాశాలలో ప్రతి విద్యార్థి రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ఈ మధ్యకాలంలో 18 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాల మధ్యలో ఉన్న వయ-స్సు కలిగిన వారు ఎక్కువ మంది వాహన రోడ్డు ప్రమాదాల్లో చనిపోవడం చాలా బాధాకరమని దానిని నివారించ వలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మైలవరం పంచాయతీరాజ్ ఏఈ సిహెచ్ రమణమ్మ,కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకులు,పంచాయతీరాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విదేశీగడ్డపై చంద్రబాబు X.O పుస్తకావిష్కరణ

● జర్మన్, ఫ్రెంచ్ భాషలలోకి అనువాదితమైన పుస్తకాన్ని జ్యూరిచ్ లో ఆవిష్కరించిన చంద్రబాబు



**జ్యూరిచ్/విజయవాడ,జనవరి 21 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పై వెలువడిన చంద్రబాబు X.O పుస్తకం జర్మన్, ఫ్రెంచ్ భాషలలోకి అనువాదం అయింది. దావోస్ లో వరల్డ్ ఎకానమిక్ ఫోరం సదస్సుకు వెళ్ళిన చంద్రబాబు జ్యూరిచ్ లో భారత కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం జరిగిన యూరోపియన్ తెలుగు డయాస్పోరా సమావేశంలో ఈ పుస్తకాలను ఆవిష్కరించారు. భారత దేశానికి చెందిన ఒక రాజకీయనాయకునికి సంబంధించి విదేశీ భాషలోకి అనువాదితమై, విదేశీ స్విట్జర్లాండ్ లో ఆవిష్కారం జరుపుకోవటం అరుదైన విషయమే. ఈ ఘనత చంద్రబాబుకే దక్కింది. గుంటూరుకు చెందిన సీనియర్ పాత్రికేయుడు డాక్టర్ శాఖమూరు శ్రీనివాసప్రసాద్, ఎపి రెరా మాజీ ఛైర్మన్ డాక్టర్ రామనాథ్ వెలమాటి ప్రేరణతో రచించిన ఈ పుస్తకాన్ని నేక్స్ టెల్ మెటా సిఈఓ శ్రీకాంత్ మిక్కిలినేని ప్రచురించి అందరికీ ఉచితంగా పంపిణీ చేశారు. తొలుత తెలుగులో ముద్రితమైన ఈ పుస్తకం దేశ, విదేశాలలో బహుళ ప్రజాదరణ పొందింది. అనంతరం ఇంగ్లీషు, హిందీ భాషలలోకి అనువాదం జరిగింది. తాజాగా జర్మనీలో నివసించే ప్రవాసాంధ్రుడు తిట్టు మద్దిపట్ల సహకారంతో జర్మన్, ఫ్రెంచ్ భాషలలోకి అనువాదితం అయింది. ఇప్పటివరకు పలు తెలుగు పుస్తకాలు విదేశీ భాషలలోకి అనువాదం జరిగినప్పటికీ, ఒక రాజకీయ నాయకుని మీద వ్రాసిన పుస్తకం విదేశీ భాషలలోకి అనువాదం కావటం అరుదైన విషయమే. చంద్రబాబు నాయుడు అనంత భావజాలాన్ని ఈ పుస్తకంలో వివరించటం జరిగింది. జ్యూరిచ్ లో జరిగిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు తో పాటు రాష్ట్రమంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు.

# సూర్యఘర్ లబ్దిదారులకు డిల్లీ గణతంత్ర వేడుకల ఆహ్వానం అభినందనీయం...

● జిల్లాకు చెందిన ఆరుగురు లబ్దిదారులకు గణతంత్ర వేడుకల వీక్షణకు అవకాశం..

● రెండు లక్షల సూర్య ఘర్ కనక్షన్‌ల రిజిస్ట్రేషన్ లక్ష్య సాధనకు చర్యలు.. ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.



**విజయవాడ,జనవరి 21 (వార్తాప్రభ) :** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూర్యఘర్ సౌర విద్యుత్ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఎటువంటి బిల్లు చెల్లింపులు లేకుండా ఉచితంగా విద్యుత్ వినియోగించుకుంటున్న జిల్లాకు చెందిన ఆరుగురు లబ్దిదారులు డిల్లీలో నిర్వహిస్తున్న గణతంత్ర వేడుకలలో పాల్గొనేందుకు కేంద్ర నుండి ఆహ్వానం అందుకోవడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. డిల్లీలో నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్ని వేడుకలను విక్షించేందుకు ఆహ్వానం అందుకున్న లబ్దిదారులను మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటా సూర్యఘర్ వెలుగులను నింపాలనే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా రెండు లక్షలా సోలార్ విద్యుత్ కనెక్షన్లు అందించేందుకు ప్రారంభించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ లబ్దిదారులను ఆకట్టుకుంటుందన్నారు. రెండు లక్షల రిజిస్ట్రేషన్ల లక్ష్యానికి గాను ఇప్పటి వరకు 59 వేల మందికి పైగా లబ్దిదారులు వారి పేర్లను నమోదు చేసుకున్నారన్నారు. ఇప్పటివరకు ఆరు వందలకు పైగా కనెక్షన్లు మంజూరు చేసి గ్రౌండిరగ్ చేయడం జరిగిందన్నారు. కనెక్షన్లు పొందిన లబ్దిదారులు గతంలో సాదరణ విద్యుత్‌ను వినియోగించుకుని నెల వారి బిల్లులను చెల్లించేవారన్నారు. సూర్యఘర్ కనెక్షన్ ద్వారా సౌర విద్యుత్‌ను వినియోగించుకుని ఎటువంటి బిల్లు చెల్లించకుండా ఉచితంగా వారికి అవసరమైన విద్యుత్ అవసరాలను తీర్చుకుంటున్నారన్నారు. సూర్యఘర్ కనెక్షన్లను వినియోగించుకుంటు ఉంచితంగా విద్యుత్ వాడుతూ జీరో చెల్లింపుదారులలో జిల్లాకు చెందిన ఆరుగురికి డిల్లీలో డిల్లీలో నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్ని వేడుకలను విక్షించేందుకు ఆహ్వానం పంపడం జరిగిందన్నారు. ఒకొక్క రాష్ట్రం నుండి 10 మంది లబ్దిదారులకు ఆహ్వానం అవకాశం కల్పించారని మన రాష్ట్రం నుండి కూడా 10 మంది లబ్దిదారులకు అవకాశం కల్పించగా అందులో ఆరుగురు లబ్దిదారులు ఎన్‌టిఆర్ జిల్లా కావడం గర్వకారణం అన్నారు. విజయవాడకు చెందిన మేడ పద్మకృష్ణ, గుంటుపల్లికి చెందిన ఎఆర్‌పిఆర్ ప్రసాద్, పోరంకికి చెందిన కోనేరు రవికుమార్, రామవరపాడుకు చెందిన వి. బుచ్చయ్య చౌదరి, ప్రసాదంపాడుకు చెందిన యం. వెంకటేశ్వరావు, కంచికచర్లకు చెందిన కె.సాయి కృష్ణలు ఈనెల 26వ తేదీ డిల్లీలో నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను వీక్షించనున్నారని తెలిపారు. వీరిని సూర్తిగా తీసుకుని సూర్యఘర్ విద్యుత్ కనెక్షన్ రిజిస్ట్రేషన్‌కు చేసుకునేందుకు ముందుకు రావాలన్నారు. రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్ కొరకు ఓసీ, బీసీ వర్గాలకు చెందిన స్వయం సహాయక బృందాలు రూ. 78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రూ. 20 వేలు లబ్దిదారు వాటాపోను మిగిలిన మొత్తాన్ని తక్కువ వడ్డీతో బ్యాంకులు రుణంగా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికీ పూర్తి రాయితీతో సౌర విద్యుత్ కనెక్షన్స్ పొందే అవకాశం ఉందన్నారు. లక్ష్య సాధనలో స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రభుత్వ ఉద్యోగులు భాగస్వామ్యం కీలకపాత్ర వహించాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో లబ్దిదారులతో పాటు ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం నోడల్ ఆఫీస్ యం. భాస్కరరావు ఉన్నారు.

# నేడు లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం జయప్రదం చేయండి: ఎన్.క్రిస్టోఫర్

● దళపతి విజయ్ కుమార్ రాక



**కాకినాడ రూరల్,జనవరి 21 (వార్తాప్రభ) :** పేదల చేత,పేదల యొక్క, పేదల కోసం సుస్థిర ప్రభుత్వం ఏర్పాటే అధికజన మహా సంకల్పం అనే నినాదంతో దళపతి విజయ్ కుమార్ జి ఎస్ఆర్ కెఆర్ చే స్థాపించిన లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా కార్యాలయం ఈనెల 22వ తేదీ న కాకినాడ రూరల్ మండలం పెనుపర్తి గ్రామంలో సాయంత్రం 5గంటలకు ప్రారంభించడం జరుగుతుందని ఆ పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్.ఎన్.క్రిష్టోఫర్ తెలిపారు.ఈ ప్రారంభోత్సవానికి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు దళపతి విజయ్ కుమార్ హాజరుకానున్నారని ఆయన తెలిపారు.అనంతరం సాయంత్రం 6గంటలకు పెనుమర్తి గ్రౌండ్లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సభలో మేధావులు,విద్యా వంతులు,బడుగు,బలహీన వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# పదేళ్లు గడిచినా...నష్టపరిహారానికి నోచుకోలేదు...!

● పరిహారం కోసం ఎన్నాళ్లు ఎదురు చూడమంటారు..? ● ఎలైన్మెంట్ రిపోర్ట్ బయట పెట్టండి ● రెవిన్యూ, ఆర్ అండ్ బి అధికారులను ప్రశ్నిస్తున్న వెల్వడం బాధితులు ● సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రోడ్డెక్కి నిరసన తెలిపిన బాధిత కుటుంబాలు



**మైలవరం,జనవరి 21 (వార్తాప్రభ) :** పదేళ్లు గడిచినా నష్టపరిహారానికి నోచుకోలేదని, పరిహారం కోసం ఎన్నాళ్లు ఎదురు చూడమంటారని,ఎలైన్మెంట్ రిపోర్ట్ బయట పట్టాలం టూ ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం,వెల్వడం గ్రామంలో బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.మైలవరం -నూజివీడు ఆర్ అండ్ బి రహదారి విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోయిన బాధితులు కుటుంబ సభ్యులతో కలిసి తమకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలంటూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డెక్కి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. రోడ్డు ప్రక్కన అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలిసేలా ఫ్లెక్సీ బ్యానర్లు ప్రదర్శిస్తూ బాధితులతో కలిసి సిపిఎం పార్టీ నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ 2016 సంవత్సరంలో నాటి మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు ఆధ్వర్యంలో రూ.25 కోట్లు వెచ్చించి ఈ రోడ్డును విస్తరించడం జరిగిందని,ఇప్పటికీ రహదారి విస్తరణ జరిగి 9 సంవత్సరాలు పూర్తయినప్పటి కీ, రెవిన్యూ,ఆర్ అండ్ బి అధికారుల దగ్గర ఎలైన్మెంట్ రిపోర్ట్ ఈరోజు వరకు లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఎలైన్మెంట్ రిపోర్ట్ లేకపోవడంపై బాధితు లతో పాటు అనేకమందిలో సందేహానికి తావిస్తుందనన్నారు.నాసిరకంగా రోడ్లు పోయడం వల్ల రహదారులు పాడుబడిపోయి ఇప్పటికి గుంతలతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు.దీనికి మూలం ఎలైన్మెంట్ రిపోర్టు ఇప్పటివరకు లేకపోవడమే అని ఆరోపించారు. అధికారులు జేబులనింపుకున్నారా?లేక రాజకీయ నాయకులు జేబులు నింపారా? అన్న దానిపై సిపిఎం పార్టీ ప్రశ్నిస్తుం దన్నారు. 9 ఏళ్ల పోరాట ఫలితంగా కొంతమంది బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించినప్పటికీ,వెల్వడం గ్రామంలో కొందరికి నేటికీ నష్టపరిహారం అందలేదన్నారు.ఇదే రహదారి విత్తరణలో చంద్రాల గ్రామ ప్రజలకు నష్టపరిహారం అందలేదన్నారు. బాధితులు అనేక మార్లు కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో బాధితులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి రహదారి విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలని లేదంటే ఈ నెల 27వ తేదీ రోడ్డుపై రాస్తారోకో నిర్వహిస్తామని సుధాకర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఆర్. రమేష్ బాబు, వెల్వడం సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి పి.నాగేశ్వరావు, మండల కమిటీ సభ్యులు ఇస్మాక్, బాధితులు అనిల్ కుమార్, చనుమోలు సత్యనారాయణ,అడ్డగిరి జమలయ్య, పద్మ ,సాయి , సీతారావమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సోమన్న "అమ్మ గోరు ముద్దలు" పుస్తకావిష్కరణ..

● రచయత సోమన్న కు 'తెలుగు కీర్తి' పురస్కారం ప్రదానం




**విజయవాడ,జనవరి 21 (వార్తాప్రభ) :** పెద్దకడబూరు మండల పరిధిలోని కంబదహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యా యుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త ,బాలబంధు గద్వాల సోమన్న 62వ పుస్తకం "అమ్మ గోరు ముద్దలు" శ్రీశ్రీ కళావేదిక సి.ఇ. ఓ డా.కత్తిమండ ప్రతాప్, కర్నూలు కన్స్యూమర్ ఫోరమ్ జడ్జి నరహరి నారాయణ రెడ్డి మరియు విచ్చేసిన ప్రముఖ కవులు,కళాకారుల చేతుల మీద కౌత పూర్ణానంద విలాస్,విజయవాడలో ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్న,రమారమి 6 వసంతాల కాల వ్యవధిలో 63 పుస్తకాలు రచించి,పలు చోట్ల వాటిని ఆవిష్కరించిన గద్వాల సోమన్న అవిరళ కృషిని గుర్తించి "తెలుగు కీర్తి" పురస్కారం ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుడు కేశవయ్య, ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు,కొప్పుల ప్రసాద్ మరియు అతిరథ మహారథులు పాల్గొన్నారు. పురస్కార గ్రహీత గద్వాల సోమన్న ను తోటి ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

# 9 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు 100 మందికి వైద్య పరీక్షలు

● మండల టిడిపి కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు




**విస్సన్నపేట,జనవరి 21 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపొడి శ్రీనివాసరావు ఆదేశాలతో స్థానిక మండలంలోని పుట్రేల గ్రామంలో ఉచిత కంటి వైద్య సేవలు నిర్వహించారు.పిన్నమనేని సిద్ధార్థ ఆసుపత్రి డాక్టర్ల సౌజన్యంతో మండల టిడిపి కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు సహాయ సహకారాలతో వందమందికి ఉచిత పరీక్షలు నిర్వహించి సలహాలు మరియు మందులు ఇవ్వడం జరిగింది. 9 మందికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించేందుకు డాక్టర్లు సిఫారసు చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు కోటగిరి వాసు బాబు, అక్షర విద్యా సంస్థల అధినేత ధనుంజయ్ దళిత నాయకులు బొడ్డు మారేశ్వరరావు డాక్టర్ విజయలక్ష్మి డాక్టర్ షారోన్ డాక్టర్ అభిషేక్ ఆసుపత్రి విస్సన్నపేట మండలం పి ఆర్ ఓ ఎన్ గాంధీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల టిడిపి క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

# రోడ్డు ప్రమాదాలపై కొమ్మారెడ్డి స్కూల్లో అవగాహన సదస్సు..



**కృత్తివెన్ను,జనవరి 21 (వార్తాప్రభ) :** రోడ్డు ప్రమాదాలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి స్థానిక కొమ్మారెడ్డి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు మంగళవారం నాడు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి మచిలీపట్నం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎండి ఐ. సిద్ధిక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిద్ధిక్ మాట్లాడుతూ రోడ్ సిగ్నల్స్ గురించి వాహనంపై వెళ్లేటప్పుడు సీటు బెల్టు హెల్మెట్ ధరించడం వలన ప్రమాదాలు జరిగినప్పుడు మనల్ని మనం రక్షించుకోవచ్చని, మైనర్ విద్యార్థులకు మోటార్ వాహనాలు తల్లిదండ్రులు ఇవ్వకూడదని ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రమాదానికి గురైన వారిని మనం చూసినప్పుడు పట్టించుకోకుండా వెళ్లకూడదని వారిని సరైన సమయంలో ఆసుపత్రికి తీసుకెళ్లడం ద్వారా వారి ప్రాణాలు కాపాడిన వారమవుతామని, చట్టపరంగా కూడా ఎటువంటి ఇబ్బందులు ఎదురు కావని పైగా ఎలా ఇతరులకు ప్రమాదాల సమయంలో సహాయం చేసే వారికి ప్రభుత్వం గుడ్ సమరిథన్ అనే పేరుతో 25 వేల రూపాయలు రివార్డుగా అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ చిన్న నిర్లక్ష్యం నిండు ప్రాణాన్ని బలికొంటుందని రోడ్డుపై జాగ్రత్తగా ప్రయాణించాలని సిద్ధిక్ సూచనలు అందరూ పాటించాలని, ఈ కార్యక్రమంలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన సిద్ధిక్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై 8 9 10 తరగతిలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిద్ధిక్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మరియు స్కూల్ సెక్రెటరీ కరస్పాండెంట్ కె ఎస్ వి జి శోభ, హెచ్ఎం ఎన్ శ్రీనివాసరావు స్కూల్ బస్ డ్రైవర్లు మరియు క్లీనర్స్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

# 24న టెండర్ల ప్రక్రియకు సర్వం సిద్ధం



**విస్సన్నపేట,జనవరి 21 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని శ్రీ మారెమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో టెండర్ల ప్రక్రియకు సర్వం సిద్ధంగా ఉన్నట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి వి దుర్గా ధన ప్రసాద్ మీడియా సమావేశం తెలియజేశారు . 4 5 6 7 8 9 షాపులనందు సుగంధాది పరిమళాలు వెదజల్లే పూజా ద్రవ్యాలు అమ్ముకునేందుకు, అమ్మవారి పాదాల చెంత భక్తులు మొక్కులు తీర్చుకునే తలనీలాలు కొబ్బరిచిప్పలు మరియు వస్త్రాలు పోగు చేసుకునేందుకు హక్కును పొందేందుకు దేవాలయ ఈవో కార్యాలయంలో సంప్రదించవలసినదిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# విస్సన్నపేట టు బొంబాయి మ్యాంగో ఎగుమతులు



**విస్సన్నపేట,జనవరి 21 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో కిట్టు మ్యాంగో గ్రోయ-ర్స్ అధినేత రాయల కిట్టయ్య అలియాస్ కిట్టు మార్కెట్ నందు మామిడి ఎగుమతులకు స్వీకారం చుట్టారు. వేద పండితుల నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో విసన్నపేట నుండి బొంబాయి మార్కెట్ కు మామిడి ఎగుమతులు ప్రప్రదమంగా మండల కేంద్రంలో ప్రారంభించినట్లు ఆయన మీడియా సమావేశంలో చెప్పారు. తుతాపురి మ్యాంగో కిలో 90 రూపాయలు పడుతుందని రైతుకు అత్యధిక ధర అందుతుంది ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మామిడి రైతులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యానికి చరమగీతం పాడుదాం!!

- రోడ్డు ప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారిద్దాం
- భద్రతతో కూడిన ప్రయాణం దిశగా సాగుదాం
- ట్రాఫిక్ నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటిద్దాం
- జిల్లా రవాణా అధికారి రంగారావు



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 21 (వార్తాప్రభ ప్రతినిధి)**నిర్లక్ష్యానికి చరమగీతం పాడుదాం అని వాహనదారులకు పలు సూచనలు తెలియజేశారు జిల్లా రవాణా అధికారి రంగారావు. ఈ మేరకు మంగళవారం జాతీయ రోడ్డు భద్రతా మాస ఉత్సవాల సందర్భంగా గోదావరిఖని బస్ డిపో వద్ద నుండి ప్రధాన చౌరస్తా వరకు టాటా మ్యాజిక్ వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. రామగుండం ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావుతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మీడియాతో అధికారులు మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. భద్రతతో కూడిన ప్రయాణం కొనసాగించడానికి ట్రాఫిక్ నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటిద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎంవిఐ సంతోష్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ రాజశేఖర్, అసిస్టెంట్ ఎంవిఐ ప్రదీప్, టాటా మ్యాజిక్ బస్టాండ్ అడ్డా అధ్యక్షులు, డ్రైవర్లు, ఓనర్లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,జనవరి 21 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన రూ .17లక్షల 93 వేల చెక్కులను 33 మంది లబ్ధిదారులకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి బాధిత కుటుంబాలకి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడిగాంధీ అందజేశారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరమని,ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సాంబశివ రావు,చంద్రికప్రసాద్ గౌడ్,కావూరి అనిల్,ఎల్లం నాయుడు, చిరుమూర్తి రాజు, సల్లావుద్దీన్,రాము,సాయి పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జనవరి 20 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజవర్గం పరిధిలోని బహుదూర్ పల్లిలో మైసీగారి శ్రీనివాస్ తండ్రి, శ్యామ్, నరేందర్, మాతృమూర్తి,గాంధీనగర్ లోని సిరాజ్ మాతృమూర్తి ఇటీవలే అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారిని ధైర్యంగా ఉండాలని ఉన్నారు. అనంతరం గాజులరామారంలో రాచకొండ నర్సింహా మాతృమూర్తి రాచకొండ లక్ష్మమ్మ పరమపదించిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ప్రజా పాలన వార్డు సభలో డిప్యూటీ మేయర్

**నిజాంపేట్ జనవరి 20 (వార్తాప్రభ) :** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ 191 ఎన్టీఆర్ నగర్ లో ప్రజా పాలనా వార్డు సభలో ముఖ్య అతిధులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొని స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ బాలాజీ నాయక్ లతో కలిసి వార్డ్ సభను ప్రారభించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లు, స్థలం ఉన్న నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి 5లక్షల ఆర్థిక సహాయం, అర్హులైన నిరుపేద కుటంబాలకు రేషన్ కార్డులు 184 మంది గుర్తింపు, ఇందిరమ్మ ఇల్లు,స్థలం ఉన్న నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయంగా 08 మంది గుర్తింపు, అదే విధంగా 413 మందికి ఇందిరమ్మ ఇండ్లు అర్హులుగా గుర్తించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ మంజునాథ్, మేనేజర్ జయ రాజు, వార్డు ఆఫీసర్ పూర్ణిమ,సీనియర్ అసిస్టెంట్ కె. ప్రతాప్ సింగ్, 191ఎన్టీఆర్ నగర్ ప్రెసిడెంట్ కృష్ణ,వైస్ ప్రెసిడెంట్ శోభరణి,జనరల్ సెక్రటరీ పగడాల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందిస్తాం!!

- ప్రతి పేదవారి ఇంటి కల నిజం చేస్తాం
- ఏడాది పాలన రాబోవు పాలనకు బంగారు బాటలు
- 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 21(వార్తాప్రభ ప్రతినిధి)** ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందిస్తాం అని తెలిపారు రామగుండం నగర పాలక సంస్థ 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్. ఈ మేరకు మంగళవారం ఆడివిజన్లో వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జీ దారుల నుండి రేషన్ కార్డ్, ఇందిరమ్మ ఇళ్ల పథకాల ఎంపిక కోసం అప్లికేషన్లను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..... కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవారి ఇంటి కల నిజం చేస్తాం అని తెలిపారు. ఏడాది పాలన రాబోవు పాలనకు బంగారు బాటలు వేస్తుంది అని అన్నారు. డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలు, సందేహాలు ఉన్న తమను నేరుగా సంప్రదించవచ్చు అని సూచించారు.

## బాలిక సాధికారత ఎన్టీపీసీ రెస్పాన్సిబిలిటీ!!

- నేటి బాలలే నవభారత్ నిర్మాతలు
- సిఎస్ఆర్ ఫ్లాగ్ షిప్ సమాజ ప్రభావిత ప్రోగ్రాం
- బాలికల ప్రతిభను ప్రోత్సహించడం జెమ్ ముఖ్య ఉద్దేశ్యం
- ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ జనరల్ మేనేజర్ అలోక్ త్రిపాఠి






**పెద్దపల్లి/ రామగుండం: జనవరి 21 (వార్తాప్రభ ప్రతినిధి)**బాలిక సాధికారత మిషన్ ఎన్టీపీసీ లక్ష్యం అని అన్నారు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ జనరల్ మేనేజర్ అలోక్ త్రిపాఠి. ఈ మేరకు మంగళవారం ఎన్టీపిసి బాల్ భవన్ లో బాలికా సాధికారత మిషన్ (జెమ్) 2024 శీతాకాల వర్క్ షాప్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా త్రిపాటి విద్యార్థులకు పలు సూచనలను చేశారు. నేటి బాలలే నవభారత్ నిర్మాతలు అని తెలిపారు. సిఎస్ఆర్ ఫ్లాగ్ షిప్ సమాజ ప్రభావిత మార్పుకు నాంది పలుకుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం కింద విద్య, మార్గదర్శకత్వం, జీవిత నైపుణ్యాల శిక్షణ వంటివి అందించబడతాయి అని తెలిపారు. బాలికల ఆలోచన విధానాన్ని పెంపొందించడం, ప్రతిభను ప్రోత్సహించడం జెమ్ 2024 ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఐదు రోజులు జరిగే ఈ వర్క్ షాప్ ను విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులందరికీ స్టడీ కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ జ్యోతి సనా త్రిపాఠి, బాల్ భవన్ ఇంచార్జ్ రూప సింఘా రాయ్, డిఎంఎస్ సీనియర్ సభ్యురాలు మల్లిక, అధిక సంఖ్యలో బాలికలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన సభల్లో పాల్గొన్న.. -మేయర్ శాంతి కోటేష్ గౌడ్, -డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,






**జవహర్ నగర్, జనవరి,21:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని పలు డివిజన్లలో జరుగుతున్న ప్రజాపాలన సభల్లో పాల్గొన్న మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు పరిచే దిశగా నిర్వహిస్తున్న ప్రజా పాలన సభల్లో సంక్షేమ పథకాలను నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా, మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అందించడం కొరకై నిర్వహించిన సభలను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలనకు ప్రాధాన్యత ఇస్తూ దరఖాస్తుల ఆధారంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించడం ద్వారా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సభల్లో భాగస్వాములు కావాలని ప్రజలందరూ అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్లు, రాజ్ కుమార్, బల్లి రోజా శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, డివిజన్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మరియు పోలీస్ సిబ్బంది, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణి ఖని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల రిటైర్డ్ స్టాఫ్ ఆత్మీయ అపూర్వ కలయిక..




**కాప్రా, జనవరి,21:(వార్తా ప్రభ)**మంచిర్యాల జిల్లాలోని కళ్యాణిఖని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల ఆల్ రిటైర్డ్ స్టాఫ్ ఆత్మీయ అపూర్వ కలయిక హైదరాబాద్ ఈ సి ఐ ఎల్ లోని కమలానగర్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో కార్య నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 9గం - 6 గం వరకు నిర్విరామంగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 1975-76 నుండి 2024 వరకు పనిచేసి రిటైర్డ్ అయినా 53ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమం మొదట ప్రార్థన గీతంతో ప్రారంభమై,పనిచేసిన కాలంలోని మధుర స్మృతులను అనుభూతులను గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమంలో ఈ ఆత్మీయ పలకరింపులతో మరువలేని సంతోషాన్ని పొందామని తెలిపారు. ఉపన్యసించిన వారిలో ముఖ్యులు కే.వీ.ఎస్ ఎన్ మూర్తి సీనియర్ రిటైర్డ్ హెడ్మాస్టర్, పి.వి.ఈ. వరప్రసాద్ రిటైర్డ్ హెడ్మాస్టర్, ఎం నాగభూషణం రిటైర్డ్ హెడ్మాస్టర్, ఎన్ ఆర్ కే మూర్తి రిటైర్డ్ హెడ్మాస్టర్ , వీరభద్ర రావు రిటైర్డ్ హెడ్మాస్టర్, డి.పరంధ్కర్ రిటైర్డ్ హెడ్మాస్టర్, కూరోజు దేవేందర్ రిటైర్డ్ హెడ్మాస్టర్, వి రాజమౌళి రిటైర్డ్ హెడ్మాస్టర్, టి. వెంకటేశ్వర్లు రిటైర్డ్ హెడ్మాస్టర్, శేషారత్నం రిటైర్డ్ హెడ్మాస్టర్, విజయభారతి రిటైర్డ్ హెడ్మాస్టర్ డి వెంకటేశ్వర్లు రిటైర్డ్ హెడ్మాస్టర్, సీనియర్ రిటైర్డ్ ఉపాధ్యాయులు డాక్టర్ టి భీమారావు, సీనియర్ లెక్చరర్ మరియు సాహితీ విద్యాసంస్థల అధినేత ఎం.సీ. నాగిరెడ్డి లు మరియు మిగతా సిబ్బంది అందరూ మాట్లాడుతూ ఈ కలయిక ఎంతో ఆత్మీయ పలకరింపులతో ఆనందాన్ని అనుభూతిని పొందామని, ప్రతి సంవత్సరంకు ఒకసారి మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం మంచిదని తెలిపినారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి అందరిని గ్రూప్ ఫోటో మెమొంటోలతో కార్యనిర్వాహక కమిటీ సన్మానించారు. మెమొంటో దాత ఎం.సీ నాగిరెడ్డి ని శాలువాతో మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.కమలా నగర్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్లారెడ్డి నీ మరియు ప్రధాన కార్యదర్శి నారాయణ ను శాలువా మెమొంటోలతో ఘనంగా సన్మానించినారు.ఈ కార్యక్రమంలో యాంకర్ గా వ్యవహరించిన జే .వీ కృష్ణారావు ను పలువురు వక్తలు ప్రశంసించారు. నిర్వాహక కమిటీ సభ్యులలోని ముఖ్యులు ఎస్ ఎస్ వి ప్రసాద్ రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్, పానుగంటి శ్రీనివాస్ రెడ్డి రిటైర్డ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్, జే.వీ కృష్ణారావు రిటైర్డ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ లు ఎంతో ప్రయాసలతో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని విజయవంతము గావించినారని పలువురు వక్తలు పొగడ్తలతో ముంచినారు. వచ్చిన సిబ్బందికి రుచి శు చి కరమైన టిఫిన్, భోజనాలు, టి అండ్ స్నాక్స్ మరియు వడ్డించడంలో పూర్వ సింగరేణి విద్యార్థులు బీరం రవి, ప్రొఫెసర్ తిరుమల, భాస్కర్, రాజమౌళి, కే. శ్రీనివాస్ రెడ్డి, ప్రేమ్ దాస్ మరియు తదితరులు చక్కటి సేవలను అందించినందులకు అభినందించడం అయినది.చివరిగా నిర్వాహక కమిటీ సభ్యులైన పానుగంటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్న ప్రతి ఒక్కరికి, మెమంటూ దాత నాగిరెడ్డి- నిర్మల దంపతులకు, కమలా నగర్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్లారెడ్డి,నారాయణ కు హృదయపూర్వక వందన సమర్పణ చేసినారు.చివరగా రిటైర్డ్ మ్యూజిక్ టీచర్ మంగతయారుతో జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించ డంతో కార్యక్రమం సమాప్తం చేయడమైనది.





## భారీ ఆహ్వానం పలికిన వైసీపీ నేతలు

**విస్సన్నపేట జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా వైసీపీ నేతలు భారీ ఆహ్వానం పలికారు. తిరువూరు నియోజకవర్గంలో గంపలగూడెం ఏ కొండూరు తిరువూరు మండలాలతో పాటు విసన్నపేట మండలం ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పిల్లి మెర్సి వనజాక్షి రాజేష్ దంపతులు, విస్సన్నపేట గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు, వైసిపి నాయకులు రామవరపు దుర్గారావు తదితరులు పట్టు శాలువాలతో పుష్పగుచ్ఛాలతో ఆహ్వానం పలికారు

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## "ఎంపీ ల్యాడ్స్"తో వాకింగ్ ట్రాక్!!

- సమస్యలు నేరుగా తెలుసుకొని పరిష్కరిస్తా
- సింగరేణి మారుపేర్ల సమస్యను కేంద్రం దృష్టికి తీసుకొస్తా
- పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 21 (వార్తాప్రభ ప్రతినిధి)**"ఎంపీ ల్యాడ్స్"తో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ కృష్ణ. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఉదయం వాకర్లతో కలిసి వాకింగ్ చేశారు ఎంపీ. ఈ సందర్భంగా నియోజకవర్గం, స్థానిక సమస్యలను తెలుసుకుని వారికి పలు హామీలను ఇచ్చారు ఎంపీ వంశీకృష్ణ. అనంతరం మీడియాతో ఎంపీ మాట్లాడుతూ.... ఇకనుంచి పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం అంతట విస్తృత పర్యటనలు చేసి సమస్యలు నేరుగా తెలుసుకొని పరిష్కరిస్తా అని అన్నారు. సింగరేణి మారుపేర్ల సమస్యను కేంద్రం దృష్టికి తీసుకొస్తా అని తెలిపారు. స్టేడియంలో సేద తీరడానికి బెంచీలను సైతం ఏర్పాటు చేస్తానని అన్నారు.

## కంపెనీ మనుగడ కోసం శ్రమించాలి!!

- పోటీ తత్వంతో ఉత్పత్తిని సాధించాలి
- జనరల్ మేనేజర్ లలిత్ కుమార్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 21 (వార్తాప్రభ ప్రతినిధి)**కంపెనీ మనుగడ కోసం శ్రమించాలి అని అన్నారు సింగరేణి రామగుండం రీజియన్ వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్. ఈ మేరకు మంగళవారం జిఎం కార్యాలయంలో డిపెండెంట్ ఉద్యోగాలు పొందిన 16 మందికి ఉత్తరువు పత్రాలను అందజేశారు మేనేజర్. ఈ సందర్భంగా ఆ ఉద్యోగులకు మేనేజర్ పలు సూచనలను చేశారు. పోటీ తత్వంతో ఉత్పత్తిని సాధించాలి అని అన్నారు. తల్లిదండ్రులను గౌరవిస్తూ పూర్తి బాధ్యత తీసుకొని వారి సంతోషానికి ప్రధాన సూత్రధారులు కావాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం గోపాల్ సింగ్, డిజిఎం పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## మనిషి అక్కడైనా... మనస్సు ఇక్కడే!!

- సప్త సముద్రాలు దాటిన ఆపన్న హస్తం
- వివాహానికి 20వేల రూ సహాయం
- సేవా కార్యక్రమాలకై పుట్టిన వీహెచ్ఆర్ ఫౌండేషన్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 21 (వార్తాప్రభ ప్రతినిధి)** మనిషి అక్కడైనా (అమెరికా)... మనస్సు ఇక్కడే(రామ గుండం) అని మరోసారి తన మానవతా హృదయాన్ని నిరూపించుకున్నారు వీహెచ్ ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ వ్యాల్ల హరీష్ రెడ్డి. ఈ మేరకు మంగళవారం రామగుండం పరిధిలోని 28వ డివిజన్ వినోబా నగరుకు చెందిన నిరుపేద ముస్లిం యువతి వివాహానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సంస్థ ప్రతినిధులు, కోఆప్షన్ మెంబర్ చేతుల మీదుగా అందజేశారు. గత సంవత్సర కాలంగా పుట్టిన గడ్డ రుణం తీర్చుకునే విధంగా సహాయ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎన్ఆర్ఐ హరీష్ రెడ్డి ఆపన్న హస్తం సప్త సముద్రాలు దాటినది అని పలువురు ఈ సందర్భంగా ప్రశంసించారు. సేవా కార్యక్రమాలకై పుట్టిన వీహెచ్ఆర్ ఫౌండేషన్ రాబోవు రోజుల్లో మరిన్ని సహాయ కార్యక్రమాలను చేపట్టి నిరుపేదల కళ్ళల్లో ఆనంద కాంతుల నింపే జ్యోతిగా ప్రసిద్ధిగాంచాలని పలువురు చప్పట్లతో అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేయడం కొస మెరుపు. ఈ కార్యక్రమంలో తస్లీమ్ భాను, జాహిద్ పాషా, రవి, శ్రీనివాసరావు, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఉద్యోగి యోగానంద్ ఆకస్మిక మృతి



**గన్నవరం, జనవరి 21 :(వార్తప్ర భ)** గన్నవరం మండలం బుద్దవరం పంచాయతీ కార్యాలయంలో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న యోగానంద్ ఈరోజు సాయంత్రం 6 గంటలకు విజయవాడ ఆయుష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.. ఈయన గతంలో గన్నవరం పంచాయతీ కార్యాలయంలో కూడా బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహించారు.

# ఎడిటోరియల్

## జగన్ అలా చేయాల్సిందే...లేకపోతే ?

ఏపీ ప్రజలకు ఏమి కావాలో అది చంద్రబాబు చేసి చూపిస్తున్నారు. ఆ విషయం లో జగన్ చాలా వెనుకబడి ఉన్నారు అన్నది ఏడు నెలల కూటమి పాలన తేల్చేసింది. ప్రజలు ఏమి కోరుకుంటున్నారు అన్నది తెలుసుకోవాలి. ఆ మీదట దానికి అనుగుణంగా యాక్షన్ కి ప్రిపేర్ కావాలి. ఈ లోగా ఎప్పటికప్పుడు అప్డేట్ జనాలకు ఇవ్వాలి. చంద్రబాబుది ప్రచార ఆర్భాటం అని ఈ రోజుకీ వైసీపీ విమర్శలు చేస్తుంది. కానీ చంద్రబాబు ప్రజలకు తాను ఎక్కడ ఉన్నాను ఏమి చేస్తున్నాను అన్నది చాలా స్పష్టంగా చెబుతున్నారు. జనాలు కూడా అది తెలుసుకోగోరుతున్నారు. ఈ విషయం వైసీపీ నేతలకు అర్ధం కాకపోతే ఎలా అన్నదే చర్చగా ఉంది. చంద్రబాబు అండ్ బృందం దావోస్ టూర్ కి వెళ్ళారని ఆర్భాటం తప్ప ఏమీ ఒరగడం లేదని వైసీపీ అంటోంది. అయితే చంద్రబాబు టీం దావోస్ లో అడుగుపెట్టినది లగాయితూ డే వన్ నుంచి అక్కడ వారు ఏమేమి చేస్తున్నారు. ఎవరితో మాట్లాడుతున్నారు ఇత్యాది విషయాలు అన్నీ కూడా వీడియోల ద్వారా ఫోటోల ద్వారా ఇతర సమాచారం ద్వారా జనాలకు చేరవేస్తున్నారు. దీని వల్ల టీడీపీ కూటమి ప్రభుత్వం తమ కోసం ఏమి చేస్తుంది అన్నది జనాలకు అర్ధం అవుతుంది. అంతే కాదు ఏపీ కోసం వారు ఏమి చేయబోతున్నారు అన్నది కూడా అర్ధం అవుతోంది. నిజానికి ఫలితం ఉంటేనే ప్రకటన అన్నది పాత నీతి. ప్రయత్నం కూడా జనాలకు తెలియాలి. తాము ఎన్ని సార్లు ప్రయత్నం చేసినా ఫలితం రాకపోతే ఆ సంగతి వేరు కానీ ఎన్ని సార్లు ప్రయత్నం చేశామన్నది కూడా జనాలకు తెలియచేయడం నాయకులకు చాలా అవసరం. ఉదాహరణకు చూస్తే చంద్రబాబు ఢిల్లీ టూర్ కి వెళ్తారు. అక్కడ ఆయన పాత్రికేయులతో భేటీ అవుతారు. తరువాత ప్రధాని హోం మంత్రి వంటి పెద్దలను కలుసుకుంటారు. ఆ తరువాత కూడా తాము వారికి ఏమేమి తెలియచేసింది, ఏ విన్నపాలు కోరింది మళ్ళీ మీడియాకు చెబుతారు. దీని వల్ల జనాలకు ప్రభుత్వం పని చేస్తోంది అన్న సందేశం కచ్చితంగా వెళ్తుంది. అద జగన్ జమానాలో ఆయన కూడా అనేకసార్లు ఢిల్లీ వెళ్లారు, కేంద్ర పెద్దలను కలిశారు, అయితే ఆయన ఏమేమి మాట్లాడిది మీడియాకు అయితే చెప్పలేదు, సీఎంవో ఆఫీసు ప్రకటన మాత్రమే జారీ చేసేది. దీని వల్ల సగటు జనాలకు వైసీపీ ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఏమిటి అన్నది తెలియరాలేదు. ఇక సామాజిక పెన్షన్ సహా ఉచిత గ్యాస్ సిలిండర్ వంటి పథకాలే కావచ్చు. చంద్రబాబు పేదల ఇంటికి వెళ్ళి అక్కడ టీ కాచి మరీ వారి ముచ్చట్లు విని వస్తున్నారు. దీని వల్ల ప్రభుత్వం ఎలా పనిచేస్తోంది అన్నది ప్రజలకు తెలుస్తోంది. అలాగే గ్రౌండ్ లెవెల్ రియాలిటీస్ కూడా పాలకులకు తెలుస్తాయి. కేవలం ఇది ఏపీలోనే కాదు తమిళనాడులోనూ అక్కడ సీఎం స్టాలిన్ అయితే ఆర్టీసీ బస్సు ఎక్కి ప్రయాణించారు. ప్రజల కష్టాలను ఆయన అలా తెలుసుకున్నారు. దానిని ఎవరూ ప్రచార ఆర్భాటం అని అనలేరు కదా. అందువల్ల వైసీపీ అధినాయకత్వం ఇలాంటి విషయాలను లాజిక్ తో ఆలోచిస్తేనే తప్ప ముందుకు వెళ్లలేరని అంటున్నారు. ఈ రోజున ఎవరు ఏమి చేస్తున్నారు అన్నది ఒకటికి పదిసార్లు చెప్పుకోవాలి. మన గురించి ఎవరో మాట్లాడుతారు అనో లేక మన పథకాలే మాట్లాడుతాయనో భావిస్తే మాత్రం అది తప్పు అన్నది 2024 ఎన్నికల్లో రుజువు అయ్యాక కూడా వైసీపీ ఇంకా లో ప్రొఫైల్ పాలిటిక్స్ ని చేస్తామంటే ఏపీ లాంటి చోట్ల కుదరదని అంటున్నారు. అందునా చంద్రబాబు వంటి వారి ముందు అది అసలు పనిచేయదనే అంటున్నారు. సో మారాల్సింది వైసీపీ అధినాయకత్వం అని అంటున్నారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### చేజర్ల మండల ఎస్ఐ తిరుమల రావు





**చేజర్ల జనవరి 21 (వార్తాప్రభ)** ఎస్ఐ తిరుమల రావు మంగళ వారం రోడ్డు భద్రత మాసోత్స వాలలో బాగంగా చేజర్లలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీ విశేషాలు అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థులు నినాదాలతో రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక ఎస్సై మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరు బాధ్యతని గుర్తు చేసారు. వాహనదారులు హెల్మెట్ విధిగా ధరించడం అలాగే ట్రాఫిక్ సిగ్నల్స్ నియమాలు వంటివి తప్పకుండా పాటించాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించి మీ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## పన్ను చెల్లింపులు ఇప్పుడు మరింత సులభం

### ఆన్లైన్ చెల్లింపుల కోసం ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ పేమెంట్

**విజయవాడ పశ్చిమ జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగర ప్రజలు సకాలంలో సులభంగా పన్ను చెల్లించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల ఉన్న క్యాష్ కౌంటర్ అన్నిటిలోనూ గూగుల్ పే, ఫోన్ పే ద్వారా పన్ను కట్టేందుకు క్యూఆర్ కోడ్ను అందుబాటులోకి తీసుకొచ్చారని విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ చెప్పారు. విజయవాడ నగర పరిధిలో గల క్యాష్ కౌంటర్ అన్నిటిలోనూ ప్రజలు క్యూ లైన్ లో నుంచొని క్యాష్ కౌంటర్ వద్ద నగదు చెల్లించడమే కాకుండా క్యూఆర్ కోడ్ ద్వారా పన్ను చెల్లించవచ్చని తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించాల్సిన ఆస్తి, ఖాళీ స్థలం, వివిధ రకాల పన్ను చెల్లింపులు సకాలంలో చేసి విజయవాడ నగరపాలక సంస్థకు సహకరించాలని కమిషనర్ కోరారు.

# శ్రీవేణుగోపాలస్వామి దేవాలయం ఛైర్మన్ వంజరపు సూర్యారావు అకాల మృతి

- శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం అభివృద్ధి లో సూర్యారావుది కీలకమైన పాత్ర
- సూర్యారావు భౌతిక కాయాన్ని సందర్శించిన మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు


**విజయవాడ పశ్చిమ జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం అభివృద్ధి లో వంజరపు సూర్యారావు కీలకమైన పాత్ర పోషించారని ఆయన అకాల మృతి తీరని లోటు అని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం రాత్రి వంజరపు సూర్యారావు (65) గుండె పోటుతో అకస్మాత్తుగా మృత్యువాత పడ్డారు. సమాచారం అందుకున్న మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు 46 వ,డివిజన్ లో వంజరపు సూర్యారావు స్వగృహంలో ఆయన భౌతిక కాయాన్ని మంగళవారం ఉదయం సందర్శించారు. వంజరపు భౌతిక కాయానికి పూలమాలలు వేసి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఆయన కుటుంభ సబ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వెల్లంపల్లి మాట్లాడుతూ తాను దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి గా వున్నప్పుడు కొత్తపేట లోని నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద గల సుమారు 120 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం అభ్యర్ధి కి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ కోటి నిధులు మంజూరు చేయించగా ఆ దేవాలయం నూతన హంగులు సంతరించుకోవడానికి గుడి చైర్మన్ గా తన కమిటీ సభ్యులు సమన్వయం తో చైర్మన్ శ్రీ వంజరపు సూర్యారావు ఎంతో కృషి చేశారని వంజరపు సేవలు వెల్లంపల్లి గుర్తు చేశారు. కాగా ఆయన మృతి యదు వంశస్తులకు తీరని లోటు అని వార్తా ప్రభ జాతీయ దినపత్రిక సంపాదకులు, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే వార్తా ప్రభ దినపత్రిక స్టేట్ బ్యూరో చీఫ్ యేమినేని వెంకట రమణ, ఐతా కృష్ణ కిశోర్, ఆంధ్ర పత్రిక విలేకరి తిరుమలశెట్టి నాగేశ్వరరావు, తదితరులు వంజరపు పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళులార్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.


# పునుగులు, బజ్జిల,పుల్కాల బండ్లు లైటింగ్ సైతం కళకళ

- కేంద్ర ప్రభుత్వ పోస్టా పీసు చిరునామా బోర్డు లు రంగెలసిపోయి వెలవెల

(యేమినేని వెంకట రమణ)

**విజయవాడ పశ్చిమ జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో,విజయవాడ నగరంలో ఎవ్వరి చిరునామా కావాలన్నా వెతుకులాట లేకుండా స్థానిక పోస్టాపీసు సిబ్బంది ని కలిస్తే ఇంటి నెంబర్ తో సహా ఫలానా వ్యక్తి ఫలానా బజారులో వుంటారని దారులు చూపించడానికి పోస్టాపీసు సిబ్బంది మార్గదర్శక పాత్ర పోషించి వెతుకులాట లేకుండా ఖచ్చితత్వ చిరునామా చెప్ప గలరు. అలాంటి పోస్టాపీసు చిరునామా కోసమే వెతుకులాట దుస్థితి పట్టిన పోస్టాపీసులు కొన్ని తమ చిరునామా చాటి చెప్పుకోలేని స్థితిలో ఉన్నాయి. రంగులు వెలిసిపోయి తమ ఉనికిని కోల్పోయిన స్థితిలో ఉన్నాయి. నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వల్ల పేవ్ మెంట్స్ , మురుగు కాలువల చప్టాలపై పునుగులు, బజ్జిలు, పుల్కాలు, న్యూడిల్స్ అమ్ముకునే చిరువ్యాపారులు సైతం కళ్లు మిరుమిట్లు గొలిపే కాంతులతో తమ తమ వ్యాపార వివరాలు, పేర్లుతో చిరునామా బోర్డులు ఏర్పాటు చేసుకోవడం సర్వ సాధారణం ఐయింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో...మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సుమారు 12 పోస్టాపీసులు తమ చిరునామా బోర్డులు రంగులు వెలసిపోయి కళా విహీనంగా వెలవెల పోతున్నాయి. విజయవాడ నగరంలో పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని విద్యాధరపురం ప్రాంతంలో ఉన్న కామకోటి నగర్ లోని విజయవాడ 12 పోస్టాపీసు కూడా






చిరునామా బోర్డు కళా విహీనంగా మారింది. ఈ విషయంపై స్థానిక పోస్ట్ మాస్టర్ లక్ష్మణరావు ని ""వార్తా ప్రభ దినపత్రిక స్టేట్ బ్యూరో చీఫ్ "" వివరణ అడుగ్గా పోస్టాపీసు చిరునామా బోర్డు రంగు వెలిసిన విషయం రాత పూర్వకంగా తన స్థాయి అధికారులకు తెలియజేశామని త్వరలోనే కొత్త బోర్డులు ఏర్పాటు చేయనున్నారని చెప్పారు.

### హమ్మయ్యా.. వైసీపీ పాలన పీడ విరగడతో పాటుగా......

# గత వైసిపి ప్రభుత్వం పెట్టిన కేసులు నుండి తెదేపా నాయకులకు విముక్తి

**విజయవాడ పశ్చిమ జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆనాటి వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనా విధానాలపై పోతాటం సాగించిన తెదేపా నాయకులపై ఒకే రోజు 4 ధర్నా కేసులు నిర్వహించగా 1 సి సి/1344 2023,2 సి సి/3251 2019,3 సి సి/1626 2023, 4 సి సి/1489 2023, మొత్తం నాలుగు రకాలు సెక్షన్ పై పోలీసులు నమోదు చేసిన కేసుల్లో మంగళవారం నిందితులకు విముక్తి కలిగించారు. సి ఎమ్ ఎమ్ కోర్టు న్యాయమూర్తులు కేసులు కొట్టేశారు. ఈ కేసులో విచారణ కు కోర్టు కు హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, రాష్ట్ర అధికార ప్రతినిధి కే నాగులు మీరా,సాదరబోయిన ఏడుకొండలు లతో పాటుగా మాజీ కార్పొరేటర్లు, బొబ్బూరి నారాయణస్వామి , పత్తి నాగేశ్వరరావు, యేదుపాటి రామయ్య ,హబీబుల్లా, డివిజన్ అధ్యక్షులు చిన్న సుబ్బయ్య, సురభి బాలు, గణపా రాము , పెరాబత్తుల రమణ, ఈగల సాంబ, నారాయణ, మాల్యాద్రి, గంగవరపు సురేష్, శ్రీకాంత్, తదితరులు కోర్టు కు హాజరు కాగా వారంతా కోర్టువారు ఇచ్చిన తీర్పుతో ఈ కేసులు



నుండి విముక్తి పొందారు. ఇదిలావుండగా ఆనాటి వైసీపీ ప్రభుత్వం తమపై పెట్టిన కేసుల్లో నుండీ తమకు విముక్తి కలిగించిన న్యాయ మూర్తులకు కేసులు నుండి బయట పడ్డ తెదేపా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి దిశగా నగరం పరుగులు

- అభివృద్ధి పనులకు ప్రజల సహకరించాలి
- 53 వ,డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీ రావు పిలుపు



**విజయవాడ పశ్చిమ జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలోడిప్యూటీ సి ఎమ్పవన్ కళ్యాణ్, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఎంపీ కేసీనేని శివనాథ్( చిన్ని ), ల సహకారంతో విజయవాడ నగరం అభివృద్ధి దిశగా పరుగులు తీస్తుందని 53 వ,డివిజన్ కార్పొరేటర్ మహదేవు అప్పాజీరావు అన్నారు. స్థానిక ప్రజలు ఈ అభివృద్ధి పనులకు సహకారాన్ని అందించాలని ఆయన పిలుపునిచ్చారు. పశ్చిమ నియోజకవర్గం లోని 53వ డివిజన్లో చాత్రాతి వారి వీధి,సుబ్బారావు వీధి లలో సుమారు 7 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు



చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం స్థానిక ప్రజల చేత పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా తక్కువ విస్తీర్ణం కలిగి ఉన్న రోడ్లు రావటంతో నిర్మాణ పనులు జరిగేటప్పుడు స్థానికంగా ఇబ్బందులు తలెత్తవచ్చున్నారు. ప్రజలు సహకరిస్తే స్వరతిగతిన రోడ్ల నిర్మాణం పనులు పూర్తిచేసి వాడుకలోకి తీసుకు వస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జన సేన నాయకులు పులిచేరి రమేష్ బాబు, అడ్డగిరి పుల్లారావు, తెలుగుదేశం నాయకులు రావూరి సత్యనారాయణ,సాయి రెడ్డి, ఖుద్దుస్, బెనర్జీ రెడ్డి, ఏ ఇ శ్రీనివాస్, తదితర స్థానికులు పాల్గొన్నారు.

# ప్రాంగణ ఎంపికల్లో సత్తా చాటిన కెబిఎన్ కళాశాల విద్యార్థులు

### ఉద్యోగాలకు అర్హత సాధించిన విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం

**విజయవాడ పశ్చిమ జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రముఖ ఔషధ కంపెనీ హెటిరో డ్రగ్స్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లు కె.బి.ఎన్.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. మంగళవారం కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఎం.ఎసి (కెమిస్ట్రీ) ఫైనల్ ఇయర్ విద్యార్థులు



14 మంది రూ. 2.80 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలకు ఎంపికైనట్లు చెప్పారు. ప్లేస్ మెంట్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ డిగ్రీ మరియు పి.జి కోర్సులు చేసేవారికి నూరుశాతం ప్రాంగణ ఎంపికలు వచ్చేలా తమ కళాశాలలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు విద్యార్థులను అభినందించారు.

## మడపల్లిలో పశువైద్య శిబిరం నిర్వహణ



**చేజర్ల జనవరి 21 (వార్తాప్రభ)** మడపల్లి గ్రామం నందు మంగళవారం ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించబ డినది. ఈ కార్యక్రమంలో దూడలకు మరియు పెద్ద పశువులకు నట్టల నివారణ మందులు పశువులలో గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించబ డినది. ఈ కార్యక్రమంలో చేజర్ల పశువైద్యాధికారి డా.రాజేష్ పశు వైద్య సహాయకులు శ్రీకాంత్ మల్లికార్జున ఎహెచ్ఏ శ్రీహరి గోపాలమిత్ర సునీల్ మరియు మడపల్లి పాడి రైతులు పాల్గొన్నారు.

### " విజయవాడ నగరానికి చెందిన లఖంరాజు సునీత కు రెబల్ స్టార్ కృష్ణంరాజు ప్రతిభా సేవా పురస్కారం"




**విజయవాడ పశ్చిమ జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రెబల్ స్టార్ కృష్ణంరాజు జయంతి వేడుకలు సందర్భంగా విజయవాడ నగరానికి చెందిన లఖంరాజు సునీత ని రెబల్ స్టార్ కృష్ణంరాజు ప్రతిభా సేవా పురస్కారం తో గౌరవించారు. ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థ హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియం లో రెబల్ స్టార్ కృష్ణంరాజు జన్మ దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ప్రముఖ సంఘ సేవకురాలు, మారుతీ మహిళా సొసైటీ డైరెక్టర్, "శ్రీమతి లఖంరాజు సునీతకు" రెబల్ స్టార్ కృష్ణంరాజు ప్రతిభా సేవా పురస్కారం" ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పూర్వ విప్ రుద్రరాజు పద్మరాజు, సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్, ప్రముఖ సినీ నటులు గౌతంరాజు, శ్రీ కృష్ణుడు , అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. కాగా సునీత కి ఈ సేవా పురస్కారం అందించడం పట్ల మూడు సార్లు గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత గజల్ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.

## జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు

### విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించిన ఎస్ఐ హనీఫ్.



**పొదలకూరు జనవరి 21 (వార్తాప్రభ)** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం పొదలకూరు పట్టణంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యా యి.ఎస్ఐ హనీఫ్ కాకతీయ కాలేజీ విద్యార్థులతో కలిసి సంగం రోడ్ సర్కిల్ వరకు రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణప్రజలకు అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను నివారించ డమే లక్ష్యమన న్నారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేం దుకు ప్రజల భాగస్వామ్యం అవసరమ న్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని కారు నడిపేవారు సీటు బెల్టు ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రఫీ అక్తర్ బాషా షరీఫ్ సురేష్ కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## మొగళ్లూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం

### రైతు సేవా కేంద్రాల్లో పంటలు నమోదు చేసుకోండి...ఏడిఏ శివనాయక్

**పొదలకూరు జనవరి 21 (వార్తాప్రభ)** మండలంలోని మొగళ్లూరు వావింటపర్తి గ్రామాల్లో మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ విస్తరణాధికారి శివనాయక్ మాట్లాడుతూ వరి పంటలో ఎలుకల బెడద నివారించ డానికి రైతులకు వంద శాతం రాయితీతో రాటల్ బ్రోమోడయాలిన్ అనే మందును ఇస్తున్నామన్నారు. ఈ మందును రైతులంతా ఏక కాలంలో తమ పంటలకు వాడాలన్నారు. అలాగే రైతు సేవా కేంద్రాల్లో తమ పంటలను విధిగా నమోదు చేసుకోవాల న్నారు. తద్వారా పంట కొనుగోలు పంట భీమా వర్తిస్తాయన్నారు. అనంతరం వరి పంటకు ఆశించే వివిధ రకాల తెగుళ్లు వాటి నివారణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వాసు ఏడుకొండల నాయక్ దీప శ్రీనివాస తేజ స్థానిక రైతులు పాల్గొన్నారు.



# గ్యాస్ పంపిణీదారులు, డెలివరీ బాయ్స్ అదనపు చార్జీ వసూలు చేస్తే లైసెన్స్ రద్దు చేస్తాం

**అదనపు సొమ్ము వసూలు చేస్తే టోల్ ఫ్రీ 1967 కు ఫిర్యాదు చేయొచ్చు.- జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ.**



**మచిలిపట్నం జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దీపం 2 పథకం అమలులో భాగంగా వినియోగదారులకు డెలివరీ బాయ్స్ ఎల్పీజీ సిలిండర్లు డెలివరీ చేసే సమయంలో అదనపు సొమ్ము వసూలు చేస్తున్నట్లుగా ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, అట్లు వసూలు చేసిన పక్షంలో సంబంధిత గ్యాస్ డెలివరీ బాయ్స్ మరియు పంపిణీదారుల పై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అటువంటి గ్యాస్ పంపిణీ ఏజన్సీలను బ్లాక్ లిస్టులో పెట్టి వారి లైసెన్సులను రద్దు చెయ్యడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ హెచ్చరిస్తూ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దీపం-2 పథకము ద్వారా అర్హులైన ప్రతి వినియోగదారునకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించడం జరుగుచున్నదని తెలిపారు. ఈ పథకంలో అమలులో భాగంగా ఎల్పిజి డెలివరీ బాయ్స్ వినియోగదారుల ఇంటి వద్ద సిలిండర్ లు సరఫరా చేయు సమయములో వినియోగదారుల నుండి నిర్ణీత మొత్తం కంటే అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదులు అందుతున్నాయని పౌరసరఫరాల కమీషనర్ వారు తెలియజేశారన్నారు.ఈ విషయమై జిల్లాలోని వివిధ గ్యాస్ పంపిణీదారులు మరియు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగిందని, ఎట్టి పరిస్థితులలోనూ గ్యాస్ వినియోగదారుల రశీదులో ముద్రించి ఉన్న ధరను మించి, గ్యాస్ వినియోగదారుల నుంచి అదనపు సొమ్ము వసూలు చేయరాదని స్పష్టం చేసినట్లు తెలిపారు. అలాగే, పౌర సరఫరాల సిబ్బందిని మరియు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ సిల్స్ అధికారులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి, గ్యాస్ పంపిణీదారులు మరియు డెలివరీ బాయ్స్ గ్యాస్ వినియోగదారుల నుంచి అదనపు సొమ్ము వసూలు చేయకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించడం జరిగినదన్నారు.అలాగే, గ్యాస్ వినియోగదారులు, వారికిచ్చిన రశీదులో ముద్రించి ఉన్న ధర కంటే అదనంగా డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని, ఆ విధముగా కాకుండా లబ్దిదారుల నుండి గ్యాస్ ఏజన్సీలు అదనంగా డబ్బులు వసూలు చేసినట్లయితే, వినియోగదారుడు సంబంధిత ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ సేల్స్ అధికారికి, మండల తహశీల్దార్/ పౌర సరఫరాల ఉప తహశీల్దార్ లేదా జిల్లా పౌర సరఫరాల అధికారి వారికి ఫిర్యాదు చేయవలసినదిగాను లేదా టోల్ ఫ్రీ నెం.1967 ద్వారా ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కావున, వినియోగదారులకు ఎల్పిజి సిలిండర్లను ఎటువంటి ఆటంకం లేకుండా పంపిణీ చేయాలని, ఈ పథకములో ఎటువంటి అవకతవకలు జరిగినా బాధ్యులైన ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్స్ మరియు డెలివరీ బాయ్స్ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## యూరియా కోసం రైతులు పడి కాపులు



**కలువాయి జనవరి 21 (వార్తాప్రభ)** మండలంలో కొన్ని వందల ఎకరాలు వరి సాగులోవున్న కారణంగా మండలంలో యూరియా కొరత ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మంగళవారం మండలం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు మండలంలోని పలు గ్రామాల రైతులు యూరియా కోసం పడికాపులు కాసి తీసుకు వెళ్లారు కొందరు రైతులకు యూరియా అందక వెళ్ళిపోయారు ఎరువులు షాప్ లలో అధిక ధరలతో యూరియా 350/- రూపాయల కి అమ్ముతున్నారని అదికూడా అందరికి ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా అధిక ధరలకు అమ్మే ఎరువుల షాప్ లపై అధికారులు తగు చర్యలు తీసుకుని ఎమ్మార్పి ధరలకి యూరియా రైతులకు అందేలా చేయాలని కోరుకుంటున్నారు.

## బిజెపి బలోపేతానికి అందరూ కృషి చేయాలి

- విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి పిలుపు
- ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడి గా అడ్డూరి శ్రీరామ్ మంగళవారం బాధ్యతలు స్వీకారం





**విజయవాడ పశ్చిమ జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సూర్యారావుపేటలోని జిల్లా పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) సమక్షంలో శ్రీరామ్ మరోసారి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగాసుజనా చౌదరి శ్రీరామ్ కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. సౌమ్యుడు,సమర్ధుడు అయిన అడ్డూరి శ్రీరామ్ ను మరోసారి జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నిక కావటం సంతోషకరమన్నారు. అడ్డూరి శ్రీరామ్ ఎల్లవేళలా కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని కొరారు. విజయవాడ పార్లమెంటు పరిధిలోని అన్ని మండలాలు , నియోజకవర్గాల్లో బిజెపి బలోపేతానికి కృషి చేయాలనీ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయం నుంచి రాష్ట్ర కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

**ఐక్యంగా అందరిని కలుపుకుని ముందుకు వెళ్తా -అడ్డూరి శ్రీరామ్**

కార్యకర్తల అందరికీ అందుబాటులో ఉంటూ రాష్ట్ర నాయకత్వం ఇచ్చే పిలుపుమేరకు అందరినీ కలుపుకుని పార్టీ కార్యక్రమాలను నిర్వహించి విజయవంతం చేస్తామన్నారు. జిల్లా అధ్యక్షుడు గా మరోసారి సేవలందించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అందరినీ కలుపుకొని ఐక్యంగా ముందుకు వెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మీడియా రాష్ట్ర ఇన్చార్జ్ పాతూరి నాగభూషణం, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి యామిని శర్మ, సూర్యనారాయణ రాజు, బిజెపి నేతలు వామరాజు సత్యమూర్తి, కిలారు దిలీప్, నూతలపాటి బాల, పైలా సోమినాయుడు, పోతిన బేసుకంటేశ్వరుడు, మువ్వల వెంకటసుబ్బయ్య, అవ్వారు బుల్లబ్బాయి, కార్పొరేటర్లు బుల్లా విజయ్ కుమార్, గుడివాడ నరేంద్ర రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ ను ఉద్యానవనంగా మారుస్తాం ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట జనవరి 21 (వార్తప్రభ)**పట్టణంలోని స్థానిక డంపింగ్ యార్డ్ ను స్వచ్ఛఆంధ్ర ప్రతినిధులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్నంలోని డంపింగ్ యార్డ్ మూలంగా ఇక్కడ పరిసర ప్రాంతాలన్ని చెత్తగా ఉండటంతో పాటు విలియంపేట మరియు పద్మావతి నగర్ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఇక్కడి నుంచి ఫిర్యాదులు రావడంతో ఎంపీ కేసినేని చిన్ని ని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తో కలిసి వివరించడం జరిగిందని వెంటనే ఎంపీ చొరవ తీసుకొని స్వచ్ఛ ఆంధ్ర చైర్మన్ శ్రీ పట్టాభి తో మాట్లాడడం జరిగిందని, స్వచ్ఛ మిషన్ లో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలోని డంపింగ్ యార్డ్ ను ఉద్యానవనంగా మార్చేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లోనే పైలెట్ ప్రాజెక్టుగా జగ్గయ్యపేట ను ఎంచుకోవడం జరిగిందని, అందులో భాగంగా అక్షయ ఇన్నోటెక్ వారి ఆధ్వర్యంలో చెత్త నుంచి సంపద సృష్టించేలా, అలాగే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, దుర్వాసన రాకుండా చర్యలు తీసుకుంటామని,డంపింగ్ యార్డు ను కూడా ప్రజలు సందర్శించేలా ఉద్యానవనం లా శుభ్రపరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, నకిరకంటి వెంకట్,ఇర్రి నరసింహారావు, పేరం సైదేశ్వర రావు, వేదులపూరి సైదా, దువ్వల రామకృష్ణ, మల్లెల కొండయ్య, జెట్టి సైదులు, తాళ్ల బసవయ్య, షేక్ మాబ్ మియా మరియు స్వచ్ఛ ఆంధ్ర ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ కృష్ణంరాజు, ప్రభాస్ యువ సేన ఆధ్వర్యంలో ఘనంగా రెబెల్ స్టార్ కృష్ణంరాజు జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ కృష్ణంరాజు, ప్రభాస్ యువ సేన ఆధ్వర్యంలో సోమవారం రాత్రి,కేంద్ర విదేశీ శాఖ సహాయ మాజీ మంత్రి, దివంగత రెబల్ స్టార్ కృష్ణంరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 53 వ డివిజన్ దూది ఫ్యాక్టరీ సందులో మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. బీజేపీ నాయకులు గా,కేంద్ర మాజీ విదేశాంగ సహాయ మంత్రి గా, సినీ ప్రపంచ పుస్తకంలో తనకంటూ ఓ ప్రత్యేక పేజీ సొంత చేసుకొని రెబల్ స్టార్ గా అభిమానులు గుండెల్లో గూడు కట్టుకొన్న దివంగత కృష్ణంరాజు సేవలు కొనియాడారు. బి సి సంక్షేమ సంఘం నాయకులు, కృష్ణంరాజు ప్రభాస్ యువసేన నగర అధ్యక్షులు పట్నాల హరిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఇన్చార్జి వై నూకలమ్మ ,కృష్ణా జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులునమ్మి భాను ప్రకాష్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగంఅధ్యక్షులు సోలంకి రాజు, దళిత రత్న పరిశపోగురాజేష్ , నగరాల సాధికారిక చైర్మన్మరుపిల్ల తిరుమలేష్ , బిజెపి నాయకులు కొత్త అమ్మవారి గుడి మాజీ చైర్మన్ పోతిన బేస్ కంతేశ్వరుడు, కూరపాటిచంద్రశేఖర రావు హై స్కూల్ ప్రిన్సిపల్ గిన్నిస్బుక్ అవార్డు గ్రహీత పండిత గానుగల యుగంధర్ ఆచారి, న్యూ జనరేషన్ఆర్గనైజేషన్ సెక్రటరీ వినయ్, 37వడివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుసుదర్శన్ ,కారుణ్య హెల్పింగ్ ఫౌండేషన్అధినేత గద్దం విజయ రాజు, ఎన్టీఆర్జిల్లా విశ్వబ్రాహ్మణ రాజకీయ చైతన్య వేదికప్రధాన కార్యదర్శి అండలూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్లపై కూటమి ప్రభుత్వం కుట్ర

- జగనన్న కాలనీల సందర్శనలో మల్లాది విష్ణు





**విజయవాడ పశ్చిమ జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పేదల ఇళ్లపై కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తూ.. వారికి నిలువ నీడ లేకుండా చేస్తోందని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆరోపించారు. నున్న, సూరంపల్లిలోని జగనన్న లేఅవుట్ లను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులతో మాట్లాడారు. త్రాగునీరు, వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు గృహ యజమానులు మల్లాది విష్ణు వద్ద వాపోయారు. వైసీపీ అధికారంలోకి వచ్చి ఉంటే.. బస్సు సౌకర్యం సహా అన్ని మౌలిక సదుపాయాలు సమాకూరి ఉండేవని మల్లాది విష్ణు చెప్పారు. కానీ కూటమి ప్రభుత్వం రావటం లబ్ధిదారుల పాలిట శాపంగా మారిందన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డిది అయితే.. ఆ ఇళ్లను పాడుబెడుతున్న ఘనత కూటమి ప్రభుత్వానిది అని మండిపడ్డారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. నిరుపేదల సొంతింటి కల సాకారం కోసం గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కాలనీల పేరుతో ఏకంగా మినీ సిటీలనే నిర్మించిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని విధంగా 31.70 లక్షల ఇళ్లపట్టాలు అక్కచెల్లెమ్మల పేరుతో రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చినట్లు చెప్పుకొచ్చారు. అలాగే ఇళ్ల నిర్మాణానికి లక్షా 80 వేల సాయం అందించినట్లు చెప్పారు. ఒక్క విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోనే 23,490 మంది నిరుపేద కుటుంబాలకు ఇళ్ల పట్టాలు కేటాయించగా.. తొలిదశలో 14,986 ఇళ్ల నిర్మాణాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నున్న లేఅవుట్ లో తొలి దశలో 4,048 ఇళ్ల నిర్మాణాలకుగాను 1,078 ఇళ్లు పూర్తి చేసినట్లు మల్లాది విష్ణు వెల్లడించారు. సూరంపల్లిలో 3,930 ఇళ్లకుగానూ 819 గృహాలతో పాటు 107 మంది సొంతగా ఇళ్లు నిర్మించుకున్నట్లు వివరించారు. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక ఆ ఇళ్లన్నింటినీ పాడుబెడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు ఇస్తామని కేబినెట్ మీటింగ్ లో ప్రభుత్వ పెద్దలు చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఇళ్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టి.. ఇప్పటివరకు ఒక్కరికి కూడా సెంటు స్థలం ఇచ్చిన పాపాన పోలేదన్నారు. అలాగే అమరావతిలో పేదలెవరు ఉండకూడదనే రీతిలో ఈ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మల్లాది విష్ణు ఆరోపించారు. గత ప్రభుత్వంలో సెంట్రల్ నియోజకవర్గంలోని 8,504 మంది పేద కుటుంబాలకు అమరావతిలో స్థలాలు కేటాయించడమే కాకుండా నిర్మాణాలకు సంబంధించి టెండర్లు పిలిచినట్లు పేర్కొన్నారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక నిర్దాక్షిణ్యంగా నిర్మాణాలను నిలిపివేసిందని నిప్పులు చెరిగారు. దీంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరగడం, మరోవైపు ఉంటున్న ఇంటికి అద్దె భారంతో లబ్ధిదారులు ఆర్థిక వెతలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక తక్షణమే పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు అందజేయాలని మల్లాది విష్ణు డిమాండ్ చేశారు. అలాగే లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు, రోడ్లు, విద్యుద్దీకరణ పనులు త్వరితగతిన పూర్తిచేసి.. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు తెలియపరచాలని కోరారు. లేనిపక్షంలో పేదల తరపున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు. ఆయన వెంట నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, యరగొర్ల శ్రీరాములు, మేడా రమేష్, జగదీష్, పఠాన్, నాగూర్, సయ్యద్ ముస్తఫా, షేక్ షేర్ అలీ, తదితరులు ఉన్నారు.



## నేడు పెదలంకలో శివదుర్గ సేవాట్రస్ట్ వృద్ధాశ్రమం ప్రారంభం.





**కలిదిండి డిసెంబర్ 21 (వార్తా ప్రభ)** కైకలూరు నియోజక వర్గం, కలిదిండి మండలం, పెదలంక గ్రామంలో శివదుర్గ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు ఆశ్రమం నేడు జనవరి 22వ తేదీన 10 గంటల 30 నిమిషాలకు ప్రారంభం జరుగుతుందని శివదుర్గ సేవాట్రస్ట్ వ్యవస్థాపకులు చైర్మన్ పంతగాని వెంకటేశ్వరరావు తెలియజేశారు.శివదుర్గ సేవా ట్రస్ట్ వృద్ధాశ్రమం ప్రారంభించడానికి, కలిదిండి ఎమ్మార్వో ఎల్.వి.ఎస్ రామకృష్ణ, కలిదిండి ఎండిఓ వి.వి.ఎస్ ఆర్కే కొండలరావు, కలిదిండి సబ్ ఇన్స్పెక్టర్ వి. వెంకటేశ్వరరావు మరియు మండల అధికారులు, గ్రామ అధికారులు, రాజకీయ నాయకులు,మరియు పెదలంక గ్రామ సర్పంచ్ గ్రామస్తులు పాల్గొంటారని అన్నారు.అలాగే కలిదిండి మండల ప్రజలు మరియు పెదలంక గ్రామస్తులు ప్రతి ఒక్కరూ పాల్గొని శివదుర్గా సేవాట్రస్ట్ వృద్ధాశ్రమం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని శివదుర్గ సేవాట్రస్ట్ చైర్మన్ పంతగాని వెంకటేశ్వరరావు తెలియజేశారు.

## ఏరువా వెంకటేశ్వర్లు ని పరామర్శించిన వై సిపి నేత తన్నీరు



**పెనుగంచిప్రోలు, జనవరి 21( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన వై ఎస్ ఆర్ పార్టీ నాయకులు ఏరువా వెంకటేశ్వర్లు (చిన్నబ్బాయి) ఇటీవలే అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి వచ్చారని తెలుసుకుని మంగళవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీల సంఘం అధ్యక్షులు మార్కపుడి గాంధీ, రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ మాజీ డైరెక్టర్ బత్తుల రామారావు, గ్రామ మాజీ పార్టీ అధ్యక్షులు కాకాని హరి, తమ్మిశెట్టి,సోమయ్య, దేరంగుల శీను, సోషల్ మీడియా కన్వీనర్ వెంకటేష్,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి,కన్నమాల శామ్యూల్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్ కు సత్కారం



**ఇబ్రహీంపట్నం, జనవరి 21 (వార్తా ప్రభ ప్రతినిధి):-** భారతీయ జనతా పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన అడ్డూరి శ్రీరామ్ కు బీజేపీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి, బీజేపీ నాయకుడు పయ్యావుల రాము శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో శ్రీరామ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ మైలవరం నియోజకవర్గ కన్వీనర్ నూతులపాటి బాలకోటేశ్వరరావు ఆధ్వర్యంలో పయ్యావుల జయలక్ష్మి, రాము దుశ్శాలువాతో శ్రీరామ్ ను సత్కరించి కొండపల్లి బొమ్మను జ్ఞాపికగా అందజేశారు. అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీజేపీ కొండపల్లి పట్టణ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి, విజయవాడ రూరల్ మండల అధ్యక్షుడు కుమార్, బొర్రా ప్రవీణ్, కృష్ణ కుమారి, భవాని, నాగమణి, సత్యవతి తదితరులు ఉన్నారు.

## శ్రీ భద్రావతి సమేత భావన ఋషి స్వామివార్ల కళ్యాణము చూతము రారండి




**విస్సన్నపేట జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మండల కేంద్రంలో శ్రీ బద్రావతి సమేత భావనరసి స్వామి వారి కళ్యాణ ఉత్సవ మహోత్సవ వేడుకలు 25వ తేదీన జరగనున్నట్లు పద్మశాలి సేవా సంఘం తెలియజేసింది. స్వస్తిశ్రీ చంద్రమనేన శ్రీ క్రోధి నామ సంవత్సర పుష్య బహుళ ఏకాదశి తత్కాల ద్వాదశి అనగా 25వ తేదీ స్థిరవారం రాత్రి 8 గంటల 25 నిమిషాలకు జ్యేష్ట నక్షత్ర యుక్త సింహాలగ్న పుష్కరాంశం నందు శ్రీ బృగవంశ సంజాతులు మృఖండ మహా రుషి పవిత్రులు శ్రీ మార్కండేయ మహా ఋషి పుత్రుడకు శ్రీ భవనా ఋషి స్వామికి ని శ్రీ భద్రావతి దేవికిని స్థానిక పద్మశాలియ సంఘ భవనం నందు కళ్యాణం నైనానందకరంగా నభూతో నభవిష్యతి అన్న చందంగా జరుగునని తెలియజేశారు. తోరణాపు ఆకు అలంకరణతో ప్రారంభమై అఖండ దీపారాధన హెూమం కొమ్ము కొయ్య డోలు నిత్యం వివాహానంతరం స్వామి వారి ఊరేగింపు మహోత్సవం స్వామి వారి పూలు ప్రసాదించుట 26వ తేదీ ఆదివారం సహపంతి భోజనం తదితరాలు జరుగునని నిర్వాహకులు చెప్పారు.

# గుంటూరు జిల్లా తాడేపల్లి లో కర్మల భవనాన్ని శుభ్రం చేసిన పి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు





**విజయవాడ పశ్చిమ జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**'అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన గుంటూరు జిల్లా తాడేపల్లి కర్మల భవనం ప్రాంగణం పి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల శ్రమ దానంతో కొత్త రూపు సంతరించుకుంది. మంగళవారం ప్రాంగణంలో ఉన్న శివాలయంలో మద్యపానం, ధూమపానం చేస్తున్నట్లు స్థానికుల ఫిర్యాదు మేరకు పి ఎస్ ఆర్ విద్యార్థులు దాని ప్రక్షాళన కు నడుం బిగించారు.పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల(అటానమస్)లో మంగళవారం గుంటూరు జిల్లా మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోనితాడేపల్లి కొత్తూరు వంతెన వద్ద ఉన్న కర్మల భవన ప్రాంగణ పరిసరాలను విజయవాడకు చెందిన పొట్టి శ్రీరాములుకళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు శుభ్రపరిచారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న స్వచ్ఛ భారత్, స్వచ్ఛఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమాల స్ఫూర్తితో పలు ప్రాంతాలను, పరిసరాలను స్వచ్ఛందంగా శుభ్రపరిచే కార్యక్రమాన్నినిర్వహిస్తున్నట్లు విద్యార్థులు తెలిపారు. దివంగతులైన కుటుంబీకుల పిండ ప్రధానాలకు వినియోగించే ఈ ప్రాంతంలోకొందరు చేరి మద్యపానం, ధూమపానం చేస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న సమాచారంతో ఈప్రాంతాన్ని శుభ్రం చేయాలనే ఉద్దేశంతో తమ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ రెడ్డి నేతృత్వంలో 50మంది విద్యార్థులు పాల్గొని ఈ ప్రాంతాన్ని శుభ్రపరిచామని అన్నారు.ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ రెడ్డి, భీమిరెడ్డి రామిరెడ్డి,సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరెడ్డి, మోహన్ బాబు, జగన్మోహన్రావు, శ్రీనివాస్ నాయుడు, ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు

# ముప్పై లక్షల రూపాయల విలువ గల రెండు వందల పద్దెమిని కేజీల గంజాయి స్వాధీనం



**వత్సవాయి జనవరి 21 (వార్తప్రభ)** జగ్గయ్యపేట నియోజక వర్గం,చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద అధిక మొత్తంలో గంజాయిని వత్సవాయి పోలీసు సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో గంజాయిని సమూలంగా నిర్మూలించాలని,గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఈగల్ ఫోర్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు,ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా అనేది లేకుండా చేయడానికి పటిష్టమైన నిఘాతో పలు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం వాహన తనిఖీలు చేయడం జరుగుతుంది.ఈ క్రమంలో రూరల్ డి.సి.పి కె ఎం.మహేశ్వర రాజు సూచనలతో నందిగామ ఏ.సి.పి. ఎ.బి.జి. తిలక్ పర్యవేక్షణ లో జగ్గయ్యపేట ఇన్స్పెక్టర్ పి. వెంకటేశ్వర్లు, వత్సవాయి ఎస్. ఐ. వారి సిబ్బంది కలిసి చిల్లకల్లు టోల్ ప్లాజా సమీపంలో వాహన తనిఖీలను నిర్వహిస్తున్న సమయంలో అక్రమంగా గంజాయి తరలిస్తున్న రెండు కార్లను,నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని విచారించగా వారి వద్ద నుండి ముప్పై లక్షల రూపాయల విలువ గల సుమారు 218 కేజీల గంజాయిని,రెండు కార్లను స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది.వారి వివరాలు అనకాపల్లి జిల్లా, రోలుగుంట మండలం, బెన్న భూపాలపట్నం గ్రామానికి చెందిన బియ్యాల నాగేశ్వరరావు (33సం), అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం, బెన్న భూపాలపట్నం గ్రామానికి చెందిన అనుమాల ప్రసాద్ (55సం ),అనకాపల్లి జిల్లా రావికమతం మండలం మరుపాక గ్రామానికి చెందిన తలారి రమణ (29సం ), నర్సీపట్నం మండలం, పాత టైపు రెడ్డి పాలెం గ్రామానికి చెందిన టైపు రెడ్డి ఎల్లయ్య (31సం) లను అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్ని జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి,పూర్తి స్థాయిలో విచారణని చేపట్టారు.

# నాయిని రఘునందన్ రెడ్డి పార్థివ దేహానికి ఘన నివాళి

**డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్**



**దంతాలపల్లి జనవరి 21 (వార్తా ప్రభ)**కాంగ్రెస్ పార్టీజిల్లా సీనియర్ నాయకులు దంతాలపల్లి మాజీ సర్పంచ్ నాయిని రఘునందన్ రెడ్డి ,మంగళవారం మృతి చెందడంతో ఆయన పార్థివ దేహానికి డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్ పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రఘునందన్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన నిరంతరం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసేవాడని, గ్రామంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందజేసేవాడని, ఇలాంటి గొప్ప నాయకున్ని కాంగ్రెస్ పార్టీ కోల్పోవడం దురదృష్టకరమన్నారు. దంతాలపల్లి గ్రామంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు మార్కెట్ వైస్ చైర్మన్ భట్టు నాయక్,డైరెక్టర్ కొమ్ము వాస పి ఎస్ సి ఎస్ చైర్మన్ సంపెట రాము గౌడ్,జిల్లా నాయకులు గురుపాల్ రెడ్డి,మద్దుల రాంరెడ్డి,కొమ్మినేని సతీష్,కొమ్మునేని రవీందర్,బ్లాక్ అధ్యక్షులు రాజశేఖర్,జిల్లా యూత్ కార్యదర్శి అవుల సురేష్,నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు హరికృష్ణ,మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్,మండల నాయకులు తండా రాములు,మాజీ ఎంపిటిసి నెమ్మది యాకన్న,రమేష్ రెడ్డి ఎస్.కె జానీ పాషా, యాకుబ్ పాషా,నవీన్ రెడ్డి,పొన్నెటి బాలాజీ.మోహన్,వెలిశాల శంకర్,చిల్లా సహదేవ్,ఓలాద్రి వెంకటరెడ్డి,పోన్నం సోమన్న,మండల మహిళా నాయకురాలు గిర్వాణి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొంటున్నారు.

# అభివృద్ధికి దూరంగా ప్రగతినగర్

**మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేత..**



**జవహర్ నగర్, జనవరి, 21:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ కాలనీ 21వ డివిజన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో నేడు జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ కి పలు అభివృద్ధి పనుల కొరకు కాలనీ సమస్యల మీద వినతిపత్రం సమర్పించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు.మేము గత 25 సంవత్సరముల నుండి ప్రగతి నగర్ లో నివసిస్తున్నాము. మా కాలనీలో కనీస సౌకర్యాలు డ్రైనేజీ, పూర్తిస్థాయిలో సీసీ రోడ్ల నిర్మాణం,కరెంటు స్తంభాలు, నీటి పైపులైనులు లేక, మున్సిపల్ కార్మికుల పారిశుద్ధ్యం నోచుకో లేకుండా, చెత్తాచెదారం పేర్కొని పోయి కాలనీ లోని ఇండ్లలో దోమలు, క్రిమికీటకాలు స్వైర విహారం చేస్తుందని అన్నారు. కాలనీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులతో,అనారోగ్యాలతో జీవనం గడుపుతున్నారని కమిషనర్ కి వినతి రూపంలో సమర్పించుకున్నారు .డ్రైనేజీ అవుట్ లైన్ లేక కాలనీలో వాడిన నీరు బయటకు వదలడంతో రోడ్డుపై వెళ్లే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.కాలనీలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల నిర్లక్ష్యం వలన కాలనీలో చెత్తాచెదారం పేరుకుపోతున్నదని అన్నారు. కావున పారిశుద్ధ్య కార్మికుల సిబ్బందిని కాలనీకి పంపించి కాలనీ శుభ్రతకు దోహదపడాలని కోరుతున్నట్లు తెలిపారు. పైన పేర్కొన్న కనీస అవసరాల కోసం కాలనీకి సౌకర్యాలు సమకూర్చాలని కమిషనర్ కి లేఖలో పేర్కొన్నట్లు కమిటీ సభ్యులు బాల నరసింహ, ప్రకాష్, కుమారస్వామి, గణేష్, జోజి, శ్రీనివాస్ తెలిపారు.

# అధైర్య పడవద్దు అండగా ఉంటాం

**బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయలు అందజేసిన**

**పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



**తొర్రూర్ జనవరి 21(వార్తా ప్రభ)** అధైర్య పడవద్దు అండగా ఉంటామని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళ వారంతొర్రురు మండలంలోని పొల్లెపల్లి, మడిపల్లి, కంటాయపాలెం, గ్రామాలలో బాధిత కుటుంబాలను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనం తరం బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తకు ఎలాంటి కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ఆమె పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లో అన్ని వర్గాల ప్రజల యొక్క సంక్షేమమే ఏకైక లక్ష్యంగా, పనిచేయడం జరుగుతుందని ప్రతి కార్యకర్త, ఓ సైనికుడి లాగా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపును ఇవ్వడం జరుగుతుందని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి అనునిత్యం కృషి చేస్తూ అందరికీ అందుబాటులో ఉంటానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, టౌన్ అధ్యక్షులు సోమ రాజశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు గంజి జయపాల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి దేవేందర్ రెడ్డి పెదగాని కళావతి సోమయ్య పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దోమకాటు వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలి

**జిల్లా మలేరియా అధికారి హుస్సేనమ్మ.**



**పొదలకూరు జనవరి 21 (వార్తాప్రభ)** దోమకాటు వ్యాధులు రాకుండా ప్రతిఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని జిల్లా మలేరియా అధికారి హుస్సేనమ్మ అన్నారు. మంగళవారం పట్టణంలోని నరసారెడ్డి కాలనీలో ఆమె పర్యటించారు.దోమ లార్వా బ్రీడింగ్ స్థలాలను గుర్తించారు. దోమకాటు వ్యాధులు రాకుండా యాంటీ లార్వా స్ప్రేయింగ్ అబెట్ ద్రావణాన్ని పిచికారీ చేయవలసినదిగా ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు.ఎక్కడైనా జ్వర పీడితులుఅధికంగా వుంటే వెంటనే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అనంతరం పొదలకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కిరణ్ రిషిత స్థానిక ఎమ్మార్వో కాలనీలోని గర్భవతులకు వైద్య పరీక్షలు చేసి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. గర్భవతులు ఆకుకూర పాలు పండ్లు గుడ్డు ప్రతిరోజు తప్పనిసరిగా తీసుకోవాలన్నా రు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు ఎం రాధా కుమారి సాని శివ ప్రసాద్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ సుమాంజలి సచివాలయం ఏఎన్ఎం కృష్ణమ్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బస్తీలలో పర్యటించిన కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ.



**కూకట్ పల్లి, జనవరి21(వార్తాప్రభ)**కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ మంగళవారం ప్రగతి నగర్, హనుమాన్ నగర్ లో వాటర్ వర్క్ అధికారితో కలిసి పర్యటించారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంజీరా నీరు వదిలే సమయ వేళలు పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రియాంక,రాజిరెడ్డి,నాగరాజు, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు టీ.నర్సింలు,కాసిం యాదవ్,శంకర్ సింగ్,ఆంజనేయులు, గణపతి,సాయి కుమార్,శివ,మహిళలు సరిత, కవిత,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణానికి మహర్దశ

**విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించడానికి తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి కృషి చేస్తోంది**

**కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో , రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుంది**



**గన్నవరం, జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఆత్కూరు గ్రామంలో రూ.76 లక్షల మేర నిధులతో రెండు సీసీ రోడ్ల నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణానికి మహర్దశ వచ్చిందని అన్నారు. గ్రామాలతో పాటు జాతీయరహదారులను కలుపుతూ అనుసంధానంగా రోడ్లను నిర్మిస్తున్నామని చెప్పారు. ఆంధ్రుల హక్కు గా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించడానికి తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి కృషి చేస్తోందన్నారు. పోరాటాలు, ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ పునర్జువింపచేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఢిల్లీ వెళ్ళిన ప్రతిసారి కేంద్రం ద్వారా మన రాష్ట్రానికి శుభవార్తను చెబుతూనే ఉందన్నారు. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించేందుకు రూ.11.440 కోట్ల ఆర్థిక ప్యాకేజీకి మంజూరు చేస్తూ కేంద్ర ఆర్థిక వ్యవహారల క్యాబినెట్ కమిటీ ఆమోద ముద్ర వేయడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి ఎంతో ఉందన్నారు. అమరావతి పోలవరం కు కేంద్రం నిధులు మంజూరు చేయటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు . గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కేసుల నుండి విముక్తి చేయాలనీ రాష్ట్రాన్ని తాకట్టు పెడితే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు అందుకు బిన్నంగా రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా హస్తిన పర్యటన చేస్తున్నారని వెల్లడించారు. రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యం గా మైనస్ డిగ్రీల చలిలో యువకుడి లా దావోస్ పర్యటిస్తున్నారని చెప్పారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే విశాఖ స్టీల్ ప్లాంట్ అప్పుల్లో కూరుకుపోయిందని వ్యాఖ్యానించారు. స్టీల్‌ప్లాంట్ ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి ఫలితంగానే రూ.11,440 కోట్లను కేంద్రం ప్రకటించిందని తెలిపారు. నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న ప్లాంట్‌ను గట్టెక్కించేది కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడేనని ఎమ్మెల్యే యార్లగడ్డ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ళ సూర్యనారాయణ ప్రసాద్ (సూర్యం), రాష్ట్ర తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, గ్రామ టిడిపి అధ్యక్షులు అట్లూరి రామ్ కిరణ్, ఉంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు ఆరుమళ్ళ కృష్ణారెడ్డి, గ్రామ ప్రముఖులు అడుసుమిల్లి రంగధామరావు, అడుసుమిల్లి రామబ్రహ్మం, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ, బాపులపాడు మండల టిడిపి కార్యదర్శి పుట్టా సురేష్,స్థానిక టిడిపి నాయకులు లంకా నాని, వడ్లమూడి సుబ్బారావు, తాతినేని సృజన్ బాబు, నాగరాజు, కొండేటి వెంకటేశ్వరరావు, కుందేటి చంద్రశేఖర్, మాదాల శ్రీనివాసరావు, నక్కా ప్రసాద్, మండాది రవీంద్ర, కడగల శ్రీనివాసరావు, కారం విజయ్, బొప్పన భాస్కరరావు, యలమర్తి నిఖిల్, సొంగా జయరాజు, షేక్ బాజీ షరీఫ్, కలపాక ఆశీర్వాదం, గంటా శ్రీను, సింగనపల్లి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషితో విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా లభించింది.

**ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**



**జగ్గయ్యపేట జనవరి 21 (వార్తప్రభ)** పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివ నారా చంద్రబాబు నాయుడు కృషితో విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా లభించిందని. ఉత్తరాంధ్రకే గాక యావత్ ఆంధ్రరాష్ట్రానికి మణిహారం విశాఖ కర్మాగారం. వేలది మంది తెలుగోళ్ళు కలిసి విరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవింపజేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందన్నారు. నాపై ఉన్న కేసుల నుంచి నాకు విముక్తి కల్పించండి, కావాలంటే మా రాష్ట్రాన్ని తాకట్టుపెడతానని సీఎంగా జగన్ రెడ్డి ఢిల్లీ వెళ్ళేవాడు. నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబు హస్తీనాకు వెళ్ళి వస్తున్నారు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హస్తీన పర్యటనకు వెళ్ళి వచ్చిన ప్రతీసారి ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం గుడ్ న్యూస్ చెప్తునే ఉంది. నేడు ఆర్థిక సంక్షోభంలో పూడుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోదముద్ర వేసింది. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలని, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే, విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని చంద్రబాబు ఆహర్నిశలు శ్రమిస్తున్నారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయిందని. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించిందని. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లైన అవసరమ ని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కూమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు , ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్లు చొప్పున మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించిందన్నారు. నేడు స్టీల్ ప్లాంట్ను సంక్షోభం నుంచి ఆదుకునేందుకు చంద్రబాబు కృషికి ఫలితంగా రూ.11,440 కోట్లు సాయాన్ని కేంద్ర ప్రకటించడం అభినందనీయం. 1994లో నష్టాల పేరుతో బీఐఎస్ఆర్ ప్రమాదం ఏర్పడితే, దాన్ని అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి పునర్వ్యవస్థీకరణ జరపకుండా, ప్లాంట్లను అమ్మడానికి ప్రయత్నించిందని. అందుకు ఎర్రన్నాయుడు నేతృత్వంలో టీడీపీ ఎంపీలు పోరాటంతో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. 1998లో నాటి ప్రధాని వాజ్ పేయ్ తో మాట్లాడి రూ.1,650 కోట్లు తీసుకువచ్చి విశాఖ ఉక్కును పరిరక్షించారు. కేంద్ర ప్రభుత్వమిచ్చిన రుణాన్ని ఈక్విటీగా మార్చాలని, రుణంపై వడ్డీని మాఫీ చేసి బీఐఎస్ఆర్కు వెళ్ళకుండా తప్పించాలని టీడీపీ ఎంపీలు కోరడంతో నాటి ఉక్కు శాఖ మంత్రి నవీన్ పట్నాయక్ రూ.1,333 కోట్ల రుణాన్ని ఈక్వీటీగా మార్చడంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ సమగ్రాభివృద్ధి కోసం కన్సల్టెంటు కూడా ఏర్పాటు చేశారన్నారు.ఉక్కు కర్మాగారానికి రికార్డు స్థాయిలో లాభాలు వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేయడం జరిగిందని, 2002లో అప్పటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొనడం జరిగింది. అప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది,

# విద్యార్థి దశలోనే రోడ్డు భద్రతపై అవగాహన పెరగాలి



**విజయవాడ, జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రోడ్డు భద్రతపై విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అప్పుడే ప్రమాదాల సంఖ్యను తగ్గించగలమని మోటార్ వాహన తనిఖీ అధికారి ఏ ఉదయ శివప్రసాద్ అన్నారు.స్థానిక అయ్యప్ప నగర్ లోని శ్రీ చైతన్య స్కూల్లో సోమవారంనాడు విద్యార్థులతో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మోటార్ వాహన తనిఖీ అధికారి ఏ ఉదయ శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు రోడ్లు దాటేటప్పుడు జాగ్రత్త వహించాలని రెండు వైపులా గమనించుకుంటూ రోడ్డు దాటలని ఆయన అన్నారు. స్కూల్ బస్సులు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు కూడా జాగ్రత్త వహించాలన్నారు. ఇంటినుండి మీ తల్లిదండ్రులు బయటకు వెళ్ళేటప్పుడు హెల్మెట్ పెట్టుకోకపోతే బైక్ మీద వెళ్లకుండా అపాలన్నారు. తల్లిదండ్రులు లేని పిల్లలు చాలామంది ఈ దేశంలో అనాథలుగా మిగిలున్నారని తల్లిదండ్రులు ఉన్న మీరు కూడా అనాథలుగా కాకుండా మీ తల్లిదండ్రులను కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా పిల్లలుగా మీకే ఉందని ఆయన అన్నారు.మోటార్ వాహన తనిఖీ అధికారి ఉదయ్ శివ ప్రసాద్, రోడ్డు సేఫ్టీ తిరుమూర్తులు, శ్రీ చైతన్య మేనేజ్మెంట్ రజని, స్కూల్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రవివర్మ వారసుడు బెజవాడ అపర బ్రహ్మ పి సి శేఖర్ కి అరుదైన గౌరవం




**విజయవాడ పశ్చిమ జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చిత్ర కళారంగంలో రవివర్మ వారసుడు బెజవాడ అపర బ్రహ్మ పి చంద్ర శేఖర్ కి చిత్ర లేఖనం కళలో అరుదైన గౌరవం దక్కింది. మనుషులను, ప్రకృతి ప్రసాదించిన ఏ రూపమైన జీవకళ ఉట్టిపడేలా చిత్ర లేఖనంలో తిరుగులేని కళాకారుడు పి చంద్ర శేఖర్ని కళామతల్లి దత్త పుత్రుడు గా చిత్ర కళా రంగంలో తనదైన ముద్ర వేసుకొన్నారు. అలాంటి కళాకారుడుకోణసీమ చిత్రకళా పరిషత్, అమలాపురం ఆధ్వర్యంలో ఇటీవలే జరిగిన చిత్రకళా బ్రహ్మోత్సవం 35వ అంతర్జాతీయ కళా ప్రదర్శనలో పి చంద్రశేఖర్, బి ఎఫ్ ఏ ఈ ఆర్ట్ కాంపిటీషన్‌లో పాల్గొని హరే హరే కృష్ణ కాన్వాస్ పెయి ంటింగ్ విభాగంలో ఆర్ట్ లెజెండ్ బ్రహ్మోత్సవం అవార్డ్ అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన అభిమానులు, హితులు, సన్నిహితులు అవార్డు గ్రహీత చంద్ర శేఖర్ కి అభినందనలు తెలిపారు.

# జాతీయ రహదారుల విస్తరణ భూసేకరణ పనులను సకాలంలో పూర్తిచేస్తాం - జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ



**విజయవాడ,జనవరి 21 (వార్తాప్రభ) :** జిల్లాలో జాతీయ రహదారుల ప్రాజెక్టుల నిర్మాణం మరియు విస్తరణకు అవసరమైన భూసేకరణ పనులను సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయా నంద్ కు వివరించారు. జాతీయ రహదారుల ప్రాజెక్టుల నిర్మాణం మరియు విస్తరణకు అవసరమైన భూసేకరణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు మరియు సంబంధిత శాఖల అధికారులతో ప్రధాన కార్యదర్శి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జాతీయ రహదారుల ప్రాధాన్యతా రహదారుల నిర్మాణం మరియు విస్తరణకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎ కొండూరు మండలం రామచంద్రపురం వద్ద రహదారి విస్తరణ అభివృద్ధికి భూమిని సేకరించి నిర్మాణపనులను సాధ్యమైనంత మేరకు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. నందిగామ వై జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై వెహికల్ అండర్ పాస్ నిర్మాణం చేయడం జరిగిందని దానికి అనుసంధానంగా అప్రోచ్ రోడ్ల నిర్మాణం దాదాపు పూర్తికావచ్చాయని ప్రధాన కార్యదర్శికి తెలిపారు. విజయవాడ బెంజ్ సర్కిల్ నుండి జాతీయ రహదారికి ఇరువైపుల సర్వీస్ రోడ్ల నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. పనులకు సంబంధించి సంబంధిత నిర్మాణ సంస్థలతో సమావేశం నిర్వహించి పనులు వేగవంతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. విజయవాడ మహాత్మాగాంధీ రోడ్లో డ్రైన్ల నిర్మాణానికి సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ కు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ చంద్ర శేఖర్, కలెక్టర్ కార్యాలయం భూ సేకరణ పర్యవేక్షకులు దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా మిగిలిన అంబేడ్కర్ స్మృతివనం పనులను త్వరలోనే పూర్తి చేస్తాం

- స్మృతివనం పనులను వంద శాతం పూర్తి చేస్తాం
- స్మృతి వనం పనులు పూర్తికాకుండానే ప్రారంభించి ప్రజలను మోసగించారు
- డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి





**విజయవాడ,జనవరి 21 (వార్తాప్రభ) :** అంబేడ్కర్ స్మృతివనం నిర్మాణ పనులు వేగవంతం చేస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం మంత్రి, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావుతో కలిసి విజయవాడలోని అంబేడ్కర్ స్మృతి వనంను సందర్శించి, మిగిలిపోయిన నిర్మాణ పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.... నవ్యాంధ్ర రాజధానిలో దేశంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు గత టిడిపి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అందుకనుగుణంగా అమరావతిలో స్థలం కేటాయించి నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయన్నారు. అయితే తదనంతర పరిణామాల నేపథ్యంలో గత ప్రభుత్వం ఆ ప్రాజెక్ట్ ను పక్కన పెట్టి, విజయవాడలో ఏర్పాటు చేసిందన్నారు. పనులు పూర్తిగా పూర్తికాకముందే ప్రారంభం చేసి ప్రజలను మోసం చేశారన్నారు. ఈ ప్రాజెక్టుకి సంబంధించి చాలా పనులు పెండింగ్ లో ఉన్నాయి, పెండింగ్లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు.

# ఆళ్వార్ దాస్‌కు ఎన్టీఆర్ వాకర్స్ ఘన నివాళి..





**గుడివాడ,జనవరి 21 (వార్తాప్రభ) :** ఇంటర్నేషనల్ వాకర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఆళ్వార్ దాస్ 22వ వర్ధంతిని ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం నెహ్రూ చౌక్ నందు 1టౌన్ సి.ఐ. మరియు ట్రాఫిక్ ఎస్.ఐ లు హాజరువగా ఆల్వర్ దాస్ గారి చిత్రపటానికి పూలమాలతో నివాళి అర్పించి అల్వా దాసు ఆత్మ శాంతి కొరకై రెండు నిమిషాలు మౌనం వహించి ఆయన జీవిత చరిత్రను అంతర్జాతీయ వాకర్స్ ఆవిర్భావాన్ని ఎలెక్ట్ గవర్నర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు తెలియజేసారు. తదుపరి పోలీస్ వారి సహకారంతో వాహనాలకు ట్రాఫిక్ రూల్స్ స్టిక్కర్ ని అంటించి చోదకులకు గులాబీ పువ్వు తో క్షేమంగా వెళ్లి క్షేమంగా రండని, నిదానమే ప్రధానమని ట్రాఫిక్ రూల్స్ అధికమించవద్దని కోరారు. ఈ కార్యక్రమం లో మహిళా వాకర్స్ అధ్యక్షురాలు దీవెన, కార్యదర్శి ప్రతిమ లు కూడా ప్రసగించారు. క్లబ్ అధ్యక్షుడు కోన రామారావు, కార్యదర్శి దిమ్మిటి శ్రీనివాసరావు, కోశాధికారి చింతా దుర్గా రామకృష్ణ, మున్నలూరి రామకృష్ణ, పొన్నూరు సత్యనారాయణ, మెరుగుమాల శివరామకృష్ణ, లింగం చిట్టిబాబు, అర్జా ప్రసాద్, బొప్పన కుటుంబరావు, కె. సూర్య నారాయణ, బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

**తారకరామా వాకర్స్ క్లబ్, గుడివాడ వారి ఆధ్వర్యంలో.. :** తారకరామా వాకర్స్ క్లబ్, గుడివాడ ప్రెసిడెంట్ మెరుగుమాల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియం ఆవరణలో వాకర్స్ ఇంటర్నేషనల్ ఫౌండర్ సుంకర ఆల్వార్ దాస్ గారి వర్ధంతి సందర్భంగా ముఖ్య అతిథి మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసరావు సమక్షంలో సుంకర ఆల్వార్ దాస్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో క్లబ్ గౌరవ అధ్యక్షులు దండమూడి సీతారామస్వామి, జిల్లా 204 గవర్నర్ సనకా సుబ్బారావు, జిల్లా కార్యదర్శి చిన్నం గంగాధరరావు, కోశాధికారి పి. నాంచారయ్య, కేదారి రాఘవయ్య, కుందేటి వెంకట ప్రసాద్, తమ్మినేని రామ్మోహన్రావు, ఘంటసాల రామకృష్ణ వరప్రసాద్, కొల్లా బత్తుల రామకృష్ణ, వీరమాచనేని శైలజ, పొట్టి సతీష్ బాబు తదితర సభ్యులు పాల్గొన్నట్లు కార్యదర్శి బచ్చు రాధాకృష్ణ తెలియజేశారు.

# కలిసి పని చేద్దాం.. గుడివాడ ప్రగతి సాధిద్దాం : ఎమ్మెల్యే రాము

- గుడివాడ పురపాల సంఘ పరిధిలోని శానిటేషన్ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే రాము..





**గుడివాడ,జనవరి 21 (వార్తాప్రభ) :** ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు కలిసి పని చేస్తే గుడివాడ ప్రగతి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులోని ప్రజా వేదిక కార్యాలయంలో పట్టణ పరిధిలోని పురపాలక సంఘ అధికారులు, శానిటేషన్ ఉద్యోగులు మరియు సచివాలయాల కార్యదర్శులతో మంగళవారం ఎమ్మెల్యే రాము ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మన గుడివాడ మన వెనిగండ్ల పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే రాము గుర్తించిన సమస్యలను ఉద్యోగుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రణాళిక బద్ధంగా మనందరం కలిసి పనిచేస్తే స్వచ్ఛ గుడివాడ రూపకల్పన కచ్చితంగా సాధ్యమవుతుందని ఉద్యోగులతో ఎమ్మెల్యే రాము అన్నారు. ఎమ్మెల్యే సూచనలతో వార్డుల వారీగా సమస్యలు మరియు తమ ఇబ్బందులను శానిటేషన్ ఉద్యోగులు మరియు సచివాలయ కార్యదర్శులు ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. వార్డుల వారీగా సమస్యలు విన్న ఎమ్మెల్యే రాము సమస్యల పరిష్కారానికి అందరం కలిసి పనిచేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు పొలాసి ఉమా, ముళ్ళపూడి రమేష్, పెద్దు శ్రీకాంత్, బూరగడ్డ శ్రీకాంత్, షేక్ ఇబ్రహీం, మున్సిపల్ అధికారులు, సచివాలయ శానిటేషన్, ఇమ్యూనిటీ కార్యదర్శులు, మున్సిపల్ ఏఈలు, వర్క్ ఇన్స్పెక్టర్లు, పలువురు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు ఇండియన్ రెడ్‌క్రాస్ చేయూత





**గుడివాడ,జనవరి 21 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరు మం॥ వడ్లమన్నాడు, హరిజనవాడలో సార్ట్ సర్క్యూటివ్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన ప్రమాద బాధితులు నత్త నాగబాబు, జంగం శ్రీనివాసరావు, జంగం నాగేంద్రరావు, మాచవరపు రోశయ్య కుటుంబాలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణా జిల్లా శాఖ జిల్లా సెక్రటరీ భవిరి శంకర్ నాథ్, ట్రెజరర్ కొండపల్లి రాం బాలాజీ లు స్థానిక తాసిల్దార్ సమక్షంలో వంట పాత్రలు తాత్కాలిక నివాసం కొరకు టార్పాలిన్ సబ్బులు పేస్టులు బ్రష్ లు నూనెలతో కూడిన హైజన్ కిట్ మరియు దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో జయసూర్య, రెడ్ క్రాస్ సిబ్బంది రౌవ్ నత్ ఖాన్ బాధిత కుటుంబాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గాణాల రామ్మూర్తి కృషి తోనే ఉన్నత అవకాశాలు



**గుడివాడ,జనవరి 21 (వార్తాప్రభ) :** విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గ ఔన్నత్యాన్ని ఇనుమడింప చేసిన మహనీయుడు గాణాల రామ్మూర్తి అని విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు చింతలూరి సత్యనారాయణ కొనియాడారు. రావ్ సాహెబ్, పండిట్ గాణాల రామ్మూర్తి 133 వ జయంతి సభ స్థానిక వీర బ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో మంగళవారం నిర్వహించారు. ఉద్యోగుల సంఘం పట్టణ శాఖ అధ్యక్షుడు వసుధ బసవేశ్వర రావు మాట్లాడుతూ ఒకప్పటి మద్రాస్ రాష్ట్ర శాసనమండలి సభ్యులు గాణాల రామ్మూర్తి కృషి పోరాటం వల్లనే విశ్వ బ్రాహ్మణ వర్గీయులు వెనుకబడిన తరగతులుగా గుర్తించబడ్డారని, ఫలితంగా వారు విద్యా ఉద్యోగ రంగాల్లో ఉన్నత స్థానాలను పొందగలిగారని ప్రశంసించారు. ఏటా పట్టణంలో తమ తమ సంఘాల ఆధ్వర్యంలో ఆయన జయంతి వర్ధంతి సభలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తొలుత రామమూర్తి చిత్ర పటానికి పూలాభిషేకం చేసి నివాళులర్పించారు. సభలో కవి ఆముదాలపల్లి గోవర్ధనాచారి, పి. సూరిబాబు పలువురు విశ్వ బ్రాహ్మణ సంఘీయులు దేవస్థాన ప్రతినిధులు పామర్తి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

**స్టడీ మెటీరియల్ అందజేత :** రానున్న పదో తరగతి పరీక్షలు సులువుగా రాసేందుకు ఉపకరించేలా రూపొందించిన స్టడీ మెటీరియల్ పుస్తకాలను ఈ సందర్భంగా పెక్కుమంది విద్యార్థులకు అందజేశారు.

# పక్కా ప్రణాళికతో రీ సర్వే చేయాలి

- రీ సర్వే ప్రక్రియపై కార్యశాల నిర్వహించిన జిల్లా కలెక్టర్





**గుడివాడ,జనవరి 21 (వార్తాప్రభ) :** ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పక్కా ప్రణాళికతో రీ సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. స్థానిక కొండపల్లి తాతిరెడ్డి మహిళా కళాశాల ఆడిటోరియంలో మంగళవారం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి గుడివాడ డివిజన్ పరిధిలోని తహసిల్దార్లు, వీఆర్వోలు, సర్వేయర్లకు కార్యశాల నిర్వహించి రీ సర్వే ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తహసీల్దార్లు, వీఆర్వోలు, గ్రామ, మండల సర్వేయర్లు రీ సర్వే ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తారని, సమన్వయం చేసుకుంటూ పకడ్బందీగా రీ సర్వే చేయాలన్నారు. సమస్యలు గల భూముల విషయంలో జాగ్రత్త వహించాలని, అనుభవదారులు హక్కుదారులు, ప్రైవేటు ప్రభుత్వ భూములు, భూ సేకరణ భూములు గుర్తించి నమోదు చేయడంలో క్షుణ్ణంగా పరిశీలించాలాన్నారు. రికార్డుల ప్రకారం సక్రమంగా ఉంటూ భూ యజమానులు లేదా రైతులకు సంబంధించిన భూ విస్తీర్ణం, భూ సరిహద్దులు వంటి వివాదాలు పరిష్కరించే క్రమంలో ఇరువురికి సమ్మతంగా ఉంటే సాధ్యమైనంతవరకు క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. రీ సర్వే సమయంలో భూమికి సంబంధించిన వ్యక్తులు స్వగ్రామంలో కాకుండా ఇతర ప్రాంతాలలో ఉంటున్నట్లయితే వారికి తప్పనిసరిగా సమాచారం అందించి పిలిపించాలని, ఇతర దేశాలలో నివసిస్తున్న వారి విషయంలో వారు సూచించిన వ్యక్తుల సమక్షంలో రీ సర్వే చేయాలన్నారు. భూమి నిజనిర్ధారణ (గ్రౌండ్ ట్రూతింగ్), భూమి ధ్రువీకరణ (గ్రౌండ్ వాలిడేషన్) ప్రక్రియలు సక్రమంగా జరిగితే రీ సర్వేలో నాణ్యమైన ఫలితాలు పొందవచ్చని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ నేపథ్యంలో రీ సర్వేకు సంబంధించిన హ్యాండ్ బుక్ ను సమగ్రంగా చదివి అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియ ప్రారంభించేముందు అందుకు సంబంధించిన వివరాలతో ఆయా గ్రామాలలో గ్రామసభతో పాటు ర్యాలీలు నిర్వహించి ప్రజలకు తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. రీ సర్వే ప్రక్రియకు సంబంధించిన అధికారులు, సిబ్బందితో పాటు ఆయా గ్రామాలలోని భూ యజమానులు రైతులతో కూడిన ఫోన్ నెంబర్లతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఏ రోజున ఏ సర్వే నంబర్లు రీ సర్వే చేస్తున్నదీ సమాచారం అందించాలని సూచించారు. అనంతరం వారు రీ సర్వే ప్రక్రియపై రెవెన్యూ అధికారులు, సిబ్బందికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర్ రావు, కే ఆర్ ఆర్ సీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం, తహసీల్దార్లు, వీఆర్వోలు, గ్రామ, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడలో రహదారుల అభివృద్ధికి 7.50 కోట్లు మంజూరు : ఎమ్మెల్యే రాము

- నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధిపై ఆర్ అండ్ బి శాఖ అధికారులతో.. ఎమ్మెల్యే రాము సమీక్ష



**గుడివాడ,జనవరి 21 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గంలో ఆర్ అండ్ బి రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.7.50 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలియచేశారు. గుడివాడ నియోజక వర్గంలో జరుగుతున్న ఆర్ అండ్ బి రహదారుల నిర్మాణ పనుల పురోగతిపై గుడివాడ ప్రజావేదికలో ఎమ్మెల్యే రాము.. అధికారులతో సమీక్షించారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ.6.53 కోట్లతో మంజూరైన 15 వర్కుల్లో.. ఆరు వర్కులు పూర్తయినట్లు అధికారులు ఎమ్మెల్యే రాముకు తెలియచేశారు. మిగిలిన 9 వర్కుల పనులు మందకోడిగా జరుగుతుండటంతో ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్ల నిర్మాణాల్లో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని.. మిగిలిన వర్కుల పనులు కూడా వేగవంతంగా జరిగేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ప్రధానంగా ప్రజలకు అవసరమైనవి, రద్దీగా ఉండే రహదారుల నిర్మాణ పనులు తరగతిన పూర్తి అయ్యేలా అధికారులు దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. అలాగే నియోజకవర్గంలో 12 కిలోమీటర్ల విస్తీర్ణం దాటిన రహదారుల అభివృద్ధికి అంచనాల రూపొందించాలని అధికారులను ఎమ్మెల్యే రాము ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి శాఖ డి.ఇ.ఇ. కె.శ్రీనివాస్, జె.ఇ.ఇ హరీష్ తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అధిక ప్రమాధకర గర్భిణీ స్త్రీలను త్వరితగతిన గుర్తించండి -డిఎం అండ్ హెచ్ వో డా.సుహాసిని

- గర్భిణీ స్త్రీలు వైద్యుల సూచనలు సలహాలు పాటించాలి -ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ
- వెలగలేరు పిహెచ్ సి లో మాతృ, శిశు మరణాలు,గర్భిణీల సంరక్షణ పై అవగాహన సదస్సు





**జి.కొండూరు,జనవరి 21 (వార్తాప్రభ) :** అధిక ప్రమాధకర గర్భిణీ స్త్రీలను త్వరిత గతిన గుర్తించడం ద్వారా మాతృ మరణాలు,శిశు మరణా లు తగ్గించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. సుహాసిని అన్నారు.మండలంలోని వెలగలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాతృ మరణాలు, శిశు మరణాలు, గర్భిణీల సంరక్షణ పై మంగళవారం అవగాహన సదస్సు జరిగింది.ఈ సదస్సుకు డి ఎం అండ్ హెచ్ ఓ డా.సుహాసిని తో పాటు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డా.ఇందుమతి, జిజిహెచ్ గైనకాలజీ స్పెషలిస్ట్ డా. టి. షర్మిల, ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ, ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ తహశీల్దార్ సిహెచ్ వెంకటేశ్వర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగాడాక్టర్.సుహాసిని ఆమె తల్లి పాలు ప్రాముఖ్యత,తల్లి బిడ్డల ఆరోగ్యం పెద్ద అంశాలపై ప్రసంగించారు.ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తప్పనిసరి గా వైద్యుల సూచనలు, సలహాలు పాటించాలని పేర్కొన్నారు.గర్భిణీ స్త్రీలు ఆరోగ్య సూత్రాలు పాటించాలని సూచించారు.పుట్టబోయే బిడ్డ కోసం ఎంతో ఆశాగా మీరు మీ కుటుంబాలు ఎదురు చూస్తుంటారని, ప్రయాణం, ఆహార విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.తల్లి బిడ్డ క్షేమంగా ఉండేలా ఏ ఎన్ ఎం లు, ఆశాకార్యకర్తలు ఎప్పటికప్పుడు వారికీ తగు జాగ్రత్తలు తెలియజేయాలనీ కోరారు.అనంతరం శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధురి దేవి,ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు,గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# ఈడుపుగల్లు సర్పంచికి ఢిల్లీకి ఆహ్వానం



**కంకిపాడు,జనవరి 21 (వార్తాప్రభ) :** మండలంలోని ఈడుపుగల్లు గ్రామపంచాయతీ సర్పంచ్ పి.ఇందిర కు ఢిల్లీ నుండి ఆహ్వానం ఢిల్లీ నుంచి ఆహ్వానం వచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కృష్ణాజిల్లా తరుపు నుంచి కంకిపాడు మండలం ఈడుపుగల్లు గ్రామపంచాయతీకి గ్రామానికి మెరుగైన సేవలు అందించినందుకు గాను ఉత్తమ గ్రామపంచాయతీ సర్పంచిగా పి. పి ఇందిర ఎంపికైనట్లు ఈ మేరకు తాడేపల్లి పంచాయతీరాజ్ కమిషనర్ ఆఫీస్ నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు తెలిపారు. ఈనెల 26వ తేదీన ఢిల్లీలో జరగబోయే గణతంత్ర దినోత్సవం వేడుకలలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఉత్తమ సర్పంచ్ అవార్డుకు ఎంపికైనందుకు సర్పంచ్ పి. స్థానిక శాసనసభ్యులు బోడే ప్రసాద్ కు, మాజీ ఎంపీపీ దేవినేని రాజాకు, పాలకవర్గానికి, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పంచాయతీ పాలకవర్గము మరియు సిబ్బంది సర్పంచ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కోలవెన్ను పాఠశాలకు స్పీకర్ బహుకరణ



**కంకిపాడు,జనవరి 21 (వార్తాప్రభ) :** మండలంలోని కోలవెన్ను మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు బి జ్యోతి కుమారి 10 వేలు రూపాయలు విలువచేసే స్పీకర్, వైర్లెస్ మైకులను పాఠశాలకు అందజేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు బి.రత్న భవాని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో అసెంబ్లీ నిర్వహణకు, తల్లిదండ్రుల సమావేశమనకు, వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ముందుకు వచ్చి స్పీకర్ ను బహుకరించడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎస్. మాధవరావు, ఉషశ్రీ, రంగ మాధవి తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188